Sundari Series No. 4.

SREE

KALAVATEE PARINAYAM

కళావతీపరిణయము.

(The first two acts)

A POEM

WRITTEN IN ADAPTATION

OF

The story of " Cymbaline " of Shakespeare, the greatest English Poet and Dramatist

BY

JAYANTI BHAVANARAYANA,
Telugu Pundit, M. L. S. School,
Jagannayakpur, Cocanada.

THIRD EDITION 500.

Vedurupaka Rayavaram,
PRINTED AT THE BHARATI TILAKA PREES,
and Published by N. V. B. Narayana Row.

1907

COPY-RIGHT.] [PRICE Rs. 0-6-0

STUDENTS LITARARY ASSOCIATION, LIBRARY No.

శ్రీరస్తు.

శ్రీ భీమలింగాయ నమః

కళావతీ పరిణయము

శుద్ధాంధ్రము.

ప్రథమాశ్వాసము.

చ. సిరిచెలితూపు ; నారి బలుచిల్వలఱేఁడు ; పసిండికొండవి
ల్లరదము నేల ; ప్రాఁబలుకు లంచపుమావులు ; కండ్లు ప్రొద్దుఱే
డొరలుగఁ జేసి కొట్టికలఁ ద్రుంచిన వేల్పుల వేల్పు దోసముల్
దొరఁగఁగమీటి ; పుట్టువులఁ దూల్చి ; మముం దరిఁ జేర్చి సాఁతకున్. 1

సీ. తొగలసంగడికాఁడు తురుముపై విరిబంతి కొఱ్కబాబాతొతు కొడుకుకుఱ్ఱ
చెలువునిసామేను కొలువుకూటపుటిల్లు కడిఁదికొండలఱేఁడు కన్నతండ్రి
యొడమిని నొఁడగూర్చుపడఁతుక చెలికత్తెమిన్న జక్కరచేడెమిన్న సవతి
కలికిజేజేవాలుగంటులు వరవుళ్ళు గారులగమిగొంగ వారువంబు
గాఁగ జగముల గాటంపుఁగనికరమునఁ, జూచికాపాడుగట్టురాచూలి మాకుఁ
దేనియలు చిల్కుతీయని తేటతెనుఁగు, పలుకుల నొసంగి నాల్కను నిలుచుగాత.

చ. పుడమిపడంతి పెన్జడుపు వోవఁగఁ జేయఁగ ; వేడివెల్గు వం
గడమునఁ బుట్టి బంటితులికల్గలరక్కసి రూపుమాపి ; నే
ర్పడరఁగ నేఁ నేలెనెవఁ ; డబ్బులువేలుపుమానికంబు నా
యెడఁదనునిల్చి ; కోరికలనిచ్చి ; కొలల్ దొలఁగించి ప్రోచుతన్. 3

సీ. చిన్నివెన్నెలఱేని చిన్నారితోఁబుట్టు పెద్దదినెడబాపు ముద్దుగుమ్మ
తెలిదమ్మిమేడలోఁ గొలువు దీర్చెడులేమ పెరగుల నుఱుమాడుగరితమిన్న

గరుడితత్తడిజోదు గారాబుటిల్లాలు కన్నులవిలుకానిఁ గన్నతల్లి
కోలలనమ్ములఁ దోలఁగించుచలినట్టు వేఁడువారలపాలి వేల్పుచెట్టు
తబిసికూటువ డెందపుఁదమ్మితేఁటి, పాలమున్నీటి గారాబుపట్టి మమ్ముఁ
గనికరంబున వెదజల్లుకనులఁజూచి, కలుముల నొసంగియనయంబుఁ గాచుగాత.

ఉ. వేలుపుచేడె లూడిగము వేమఱుసల్పఁగ ; బాసవాల్దొరల్
మ్రోలనునిల్చి ప్రానుడుల ముద్దుగ బల్కుచునుండఁ ; బల్కుబ్రో
యాలినిగూడి ముజ్జగము లారయుచుండెడు వేల్పుపెద్ద మ
మ్మేలుచు నెల్లకోరికల నీవుత మిక్కుటమైనమక్కువన్. ౬.

సీ. కమ్మనివిరితావి క్రొమ్ముడి దిగజాఱి చిన్నారిమూఁపునఁ జిందులాడ
జింకపొక్కిలిచుక్క చెమరుచిత్తడిబొట్టు గ్రమ్మిమిక్కుటముగాఁ జెమ్మగిల్లఁ
జెవిపిరి నలరాదు చిఱుతతేఁటులబారు చొక్కంపుఁ బాటను సుతులనొసఁగ
వెలిసారెలిగురునున్వేళ్ళతాఁకుడుచేతఁ జెంగల్వ క్రొంబూవురంగులీనఁ
దొలినుడులు చల్మకత్తెలై కొలిచియుండ, గొప్పతెలిదమ్మిగద్దెపై నొలువుసలుపు
నలువయిల్లాలు నానాల్క నిలిచి తేనె,లొలుకుపలుకుల నొడఁగూర్చి మముఁగాత

ఉ. నిబ్బరమైనబత్తి మదినొక్కన మ్రొక్కులొనర్తు నాదుబల్
కబ్బముఁ జాగఁ జేయ వెనకయ్యకు; నేనుఁగుమోముసామికిన్;
గొబ్బరపంటు లుండ్రములు కూరిమి మెక్కెడు మేటిజియ్యకున్;
గుబ్బలిరాచచూలి పెనుకోరికఁ గన్నయనుంగుపట్టికిన్. 7.

సీ. తెలిపుల్గు నెఱరౌతు బలుదీమసం బేదఁ గలిగించె మేతాలుపుల నెవండు
చేయికన్నులమేటి పీటికిసాటిగా వీడుగావించిన ప్రోడయెవఁడు
నిక్కంబు దప్పని నేలరాయుని వేల్పురాగద్దె నిలిపిన జోగియెవఁడు
వెన్నునితోడచూలి చిన్నికుఱ్ఱనితోడఁ గంటూనినకడిందిదంట యెవ్వఁ
డనటి. శేరింటి వేలుపుటందగత్తెఁ, దికమకపడంగ నీసునదిట్టెనెవ్వఁ
డట్టివావంగసపుసామియైన రాచ, పాఱునకు, గేలుమోడ్చెద బత్తిమిగుల. ౮

గీ. కొలుతు నొజ్జల నాకుండికొలపుఁ బాల, వెల్లికినినింతు నెలయయి వెలయువాని
నెల్లవిద్దెల కెల్లయై యెసఁగువాని, వ్యాసమూర్తుల బత్తినివ్వటిలమదిని. 9.

సీ. తనలోనిదాయలఁ దాలిమిఁ దెగటార్చి బ్రతికెఁ గుచేలునిపగిది నెవఁడు
కడిఁది జయంతి వంగడపుఁబాలేటికి నిండుచందురుమాడ్కి నెగడె నెవఁడు
కలనైన నొకయీఁగకొలంత నిక్కంబు విడువక మనుగడఁ గడపె నెవఁడు
కీలుకొడాడించు తోలుబొమ్మలపోల్కి జగమని యన్నింటిఁ దెగడె నెవఁడు
బ్రతికియున్నట్టియూన్నాళ్లు బత్తిమిగులఁ, బున్నియపుఁబుట్టులనె ప్రొద్దుపుచ్చె నెవ్వఁ
డట్టినను గన్నతండ్రి రామన నెడందఁ, దలచి కేల్మోడ్చి మ్రొక్కెద నెలమిమీఱ.

సీ. తలఁపనారంబోతిదక్క నేయమ్మకు నెనయైనచెలు లబ్బరీలువునను
నేలచేడియదక్కఁ దాలిమి నేపూవుబోణికిఁ గొమ్మలు పురుడుగారు
వలమురితాలుపుచెలిదక్కఁ గలిమి నేకలికికిసరిగారు గరితలెల్లఁ
దిగకంటిచెలిదక్క దిట్టతనాన నేయింతికి వాల్గంటు లీడుగారు
బంతితేరుల దొర పట్టిపడతిదక్క, గొడవగములకు సైరించుగొనమునందు
సాటిగారె నెలంతకు బోటులెల్ల, నట్టినను గన్నతల్లి వేంకమఁదలంతు. 11.

క. తొలుతం జేజేబాసను, వెలయించి యసంబుగన్న విన్నాణులకున్
గలుఁగుంబుట్టుగుదొరకుం, బులుపుట్టుగు తబిసి కెలమి మ్రొక్కులొనర్తున్. 12.

గీ. మున్ను నన్నయఁ గొండాడి మోడ్తుఁ గేలు, సోమయాజికి నాచనసోమునకును
జొక్కమగు తెల్గునకుఁ ద్రోవచూపిమిగుల, గొప్పఁగాంచినకబ్బంపుఁగూర్పరులకు.

గీ. కాళిదాసంత సుగుడికిఁ గలవుతప్పు, లనఁగ నాబోటికొదవుట యబ్బురంబె
కాంచి నెరసులఁ బరియాచకంబు మాని, దిద్ద మిము వేఁడుకొనుచుందుఁ బెద్దలార!.

వ. ఇట్లెల్ల వేలుపులకు నుల్లంబున మొల్లంబగు బత్తి వెల్లివిరియం గైవారంబులు గావించి
కొలపుసాములం దెలిచి, యొజ్జలహజ్జపోయికి జోహారువు లొనర్చి, తలిదండ్రుల కెరఁ
గి, పేరు మోసినకబ్బంపుఁ గూడుపరుల వేలువేలఁ బేరుకొని. యీలువు గలవాలు

గంటులలో మేలుబంతి యనంగాఁ బ్రిలు నొకపాత్రయాలి పెండిలికత నచ్చెనుగఁన నుడువంగడఁగు నదనున.

సీ. మొలను బెబ్బులితోలు, తలను వేలుపుజాలు, కొమరారు బలువెండికొండప్రోలు
పాపరామెడనూలు పనిత్రిప్పతోలిచూలు చిన్నారితెజింకచేఁ జెలఁగుకేలు
గెలుపును గొనఁజాలు గిత్తవార్వపుడాలు వలకేల మువ్మొనల్వాఁడిశాలు
చందమామనుబోలుచక్కని మైడాలు కోరి మేన్సగపాలుఁగొనినిచూలు
గలుగు వెలివేల్పు గాటంపుఁగనికరమున, నాదుపొత్తంబు తనకస్వనంబొనర్ప
మదిమొదవఁజేసెఁ జెలిపుఖుమానిసిగమి "సయ్యా! మాపుశ్నె" యని చేరి యుదగుండ.

షష్ఠ్యంతములు.

క. మిక్కుటముగునక్కటికము, నెక్కొన నబ్బాసవాలునిసుఁగన కుసుమాల్
గ్రక్కున నొసంగి జమునిం, జక్కాడి యస్తంబుగన్న జగముల్దొరకున్. 17.

క. ఎనలేనిబత్తి వెలయఁగఁ, గనుదమ్ముల, బూజసేయ గాటపునెయ్యం
బునఁ జుట్టువాలు సిరిచెల్లి, పెనిమిటికి నొసంగినట్టి పెనువేల్పునకున్. 18.

క. చిరితొండఁడు తనయుఁడు కొ, మరుఁ డల్లఁడు గదునిమి బత్తిమదినివ్వటిలన్
సరగం గూరగనిడఁ గని, కరమడరఁగ బొట్టినొసఁగి కాచినదొరకున్. 19.

క. తిగకొటికలరాకాసులఁ, దెగటారిచి చిటికలోనఁ దెలిగంటిగమిన్
వగఁదేలిచి కాపాడిన, జగజెట్టికిఁ గొండవీటిజంగంబునకున్. 20.

క. విమ్రదిమ్మరికూటువఁ దాఁ, జెనుమేటినటుంటుఁ బొంగు వేల్పు పెద్దన్
గనలునఁ గనుఁగొని తలఁదుని, మినబియ్యపు బత్తులకును మేలిడు దొరకున్. 21.

వ. ముమ్మరమ్మగుబత్తి నెమ్మదినెక్కొనఁ బెక్కులు మొక్కులొనరించి యొప్పు కట్టిక పుంగనియగు ముక్కంటికప్పనంబుగ, నటనికనికరంబు పెంపున నాయొనర్పంబూనిన కళావతి పెండిలికత తెలుంగుటి పనిన. 22.

సీ. మేడల మగటాల మొగపురాయని గాంచి వెలిగారు భీతిచే వెనుక కొదుగఁ
జిల్వచెల్వలు గడ్డఁజేరి తానములాడు। వీటిబోటులతోడ వియ్యమందఁ
దలిచాన కల్మితొయ్యలియు నేస్తముగూడి మాటికి నింటింట మసలుచుండఁ
బూఁదేనెకాలువల్ పొలములజాల్వాఱి ముక్కారుపంటలఁ బాదలఁజేయఁ
జిగురుకొమ్మైనఁ జేఁగను జెంది పొదల, మిక్కుటపుఁజక్కఁదనముల కెక్కుచుఁ
బొలుపు తెచ్చుచు గుజరాతిపుడమి కెల్ల, వెలయు సౌరాష్ట్రమనఁగను వీడొకండు.

గీ. కోటకొమ్మలఁ జెక్కిన గొప్పగొప్ప, మానికంబుల జిగులచే మావు లెట్టి
యిరులు గ్రమ్మిన దివియల సరకుగొనక, వీటఁ జొరలాడుదురు లెంకగూటువోగిని.

గీ. ప్రోలి మేడలయొప్పును; బాడవు సెలుల, చక్కఁదనమును గని కలుచందమెల్ల
నుడువదొరఁకొన్న నొక వేయినోళ్లు గలుగు, పాప ఁడేఁడును వాదడఁబడక యున్నె.

చ. తనసరి చేసికంటియును; దామరకంటియుఁ బూజలందుటన్
దనవుఁ గొలంతయాట నెదఁదామరచాలి కడెందకొందలం
బును బడి నేల వేలుపుల పొల్పును దాలిచి యెల్లవారిచే
ననయముఁ బూజఁగాంచెనన నచ్చటిపాఱులు వోల్తురెంతయున్. 26.

చ. చెదుగుఁగయాళిరక్కసులఁ జెందుచునుండుటఁ దొంటిబాములన్
బుడమిని రాచబోగములఁ బొందుటకుందలిరేక వెన్నుఁడిం
పడరఁగఁ బెక్కురూపులయి యక్కటికంబగలరాచగీములం
బొడమి సుగంబులొందెనన బొల్తురు నాడెపు రాచకందువుల్. 27.

చ. చిలువల పేరులుం; బుసుక; చిచ్చుఱకన్నును; దువ్వితోలు; ప్రు
వ్వులు దొరబాడివీడి తన పేదటికంబును బాఱుఁదోలఁజే
మలవిలుకాఁడు లిబ్బిదొర భూని; తిరంబుగ మాను నేర్తుఁడై
పొలిచిన నంచుఁ బల్కుదురు ప్రోలఁ దలిర్చెడు మేటిశోమటుల్. 28.

గీ. ఇండ్లఁ దరుగనిమొదమి పెంపెసఁగుచుండఁ, బాఁడి పంటల సేవంక నీడులేక
నేలజేజేలపై బత్తి గీలుకొలిపి, కరము వెలయును రవ్వీటఁ గమ్మసీమ. 29.

సీ. మగనిమాటసహాయము పాటాడియెఱుఁగదు నొచ్చినవారను నుడువదొకటి
తిలకించుఁ దోబుట్టు గులమాడ్కి నొరులను గాపాడునదలఁ గనికరమునఁ
బొలియింపఁజాలదు చలిచీమ నేనియు సందఱఁ దనవారి యట్లసాఁకు
దురుసుపల్కులు నాల్క తుదకు రానీయదు కల నేని పలుకదు కల్లమాట
సలుపునుడిగంబు పెద్దవారలను గన్న, వినువడఁకువ నానవెయ్యేడలనెనఁ
గొండెకత్తెలఁ జేర్పదు దండనెపుడు, చెలువ కెనయైన క్రొత్తడి గలదెపుడును. 41.

సీ. పాలఁతితాల్మికి నేల పువ్వారుబోణియు బాపురే! యనివింత పడిపొగడఁగఁ
గలికియొల్లువునకు గట్టురాపట్టియు నరరే! పురే! బళే! యనుచు నెన్నఁ
బడఁతి చక్కఁదనంబుఁ బరికించియింతుబిల్ దొరసానిమదినిండుదుకు చెందఁ
బ్రోయాలియోగి పెంపునకుఁ జాగపుఁ జెట్టువెగ్గలంబగు నాన వెల్లఁబాఱఁ
బుడమిఁ బొడమిన పలుకుపూబోణియనుచు, మేనుదాల్చిన క్రొక్కారు మెఱుపటంచుఁ
బజలుగొండాడ బంగారుపతిమజాడ, నలరుజవరాలు రాజవాహనునియాలు. 42.

క. అయ్యాలు మగలు గాటపు, నెయ్యంబునఁ గాపురంబు నెరపుచునెడఁదన్
దియ్యందన మెసఁగఁగ మరు, నయ్యాయుఁ బొల్కడలి పట్టి యట్టులనుండన్. 43.

చ. మునుపొగ గోరపుంగలన మొక్కల మొప్పఁగ నిల్చిమార్తుఁడన్
దునుముచు జీవితేశ్వరకను గ్రుంపఁగవచ్చెను ముల్కకడ్డమై
తనమెయిగడ్డిపోఁచగ వెదంసలపోయుచువీడ్; సామియ
ప్పను మొగినీఁగ నేఁడతని ముద్దుపాలంతుక చూలుదాల్చుటన్. 44.

ఆ. తనమగండు కెడనెననుసుద్దియాలించి, దండమున నుమిగుల కుందిస్రుక్కి
మగువయొక్కనాఁడు మగబిడ్డఁగనిమేను, విడిచియపుడ చేరె వేల్పుటింకి. 45.

ఉ. అప్పుడు వేగువేగియది యంతయుఁ జెల్పఁగఁ గుందిదాదులన్
గుప్పునఁ బిల్చి తేఁడు "నిసుఁగుంగొనితెండు" నియానతీయనా
చొప్పునఁ దెచ్చికందువును జొక్కపు టంతిపురంబుఁ జేర్పఁగా
నుప్పిరిగొన్న మక్కువను బొంగెను జీవి యనుంగు చానయున్. 46.

క. తనకుంబిడ్డలు లేమిని, దనబిడ్డనిపగిదిఁ జూచి తలిదండ్రులు పో
యినకొఱఁతయొదవకుండఁగఁ, గనిసాఁకుచునుండె ఱేఁడు కనికరము మెయిన్.

గీ. అంతకొన్నాళ్లుకాఁ గనియనుఁగుమగువ, కడుపుతాల్చెఁ జిట్టుముల్గడితమయ్యెఁ
గోరికలు మిక్కుటంబయ్యెఁ గొనలుసాగెఁ, గానుపుఁ గల్గెనొకవింతకలిమిపెంపు.

గీ. పగడపుంజిగిఁ దెగడెడుచిగురుమోవి, తెల్లుపూవు తెలుంగున వెల్లఁబాఱె
మించువాలును గేరెడుమెలఁతయారు; నల్లఁద్రాఁచును బలుమాఱు నవ్వఁ జాఁగె. 49

గీ. పుడమిపూఁబోణియాలేమ కడుపునందుఁ; గూఁతునై పుట్టవలెననుకోర్కెఁ జేసె రవ
మున్న గాలోనఁ జొచ్చుచునున్నదో యన, మగువకును మిక్కుటంబయ్యె మంటిచవి

క. అడుగాముడయ్యె; నడకలు, కడుఁ దొట్రిల్లె; బడలికలును గాటంబయ్యెన్;
దొడవులొకకొన్ని సడలెను, బడఁతుకకును జాలొకింతవఱలెడునదనన్. 51

గీ. నెలఁతుకకునిట్లు తొమ్మిదినెలలునిండె, నంతనొకనాఁడు బంధుగులలర; సాటి
కాంతలుగంటులుహోళి మైగడనసేయఁ, గనియె నారామిటారి చక్కనికుమారు. 52

వ. అప్పుడు రాజవాహనుం డింతంతనరాని సంతసంపు వెల్లువ జాలున నోలలాడి;
యిలువేలుపులకు హోళిమీఱ జోహారులొనరించి! కడునడఁకువను బుడమిఱే
డయుండ్రు తనకిడిన యుడుగరలఁ బుడమిజేజేలకుఁ బసదనంబుగ నొసంగి; యొ
క్క చక్కనిముహూర్తంబున గారాబుకూఁతునకుం గళావతియనియును; దనకు సం
బులొసఁగిన విసువాసంబునం జేసి పడవాలుబుడుతకు విజయసారుం డనియును;
చేళ్ళిడి డెందంబున మఱియొక తెఱఁగున నలదలఁపక యిరువుర నొక్క పరుసునఁ
బరికించుచుఁ గంటికి ఱెప్పయుంబోలె నరసి కాపాడుచుండె నట్టిపిమ్మట. 53

గీ. పూవిలుపజీరుసోయగమునను సవ్వు, ముద్దుకొమరుల సరవి నా ముద్దురాలు
కాంచెనిరువురఁ దనదువంగడపుఁ బాల, వెల్లి వెలయించునిండుజాబిల్లులనఁగ. 54

గీ. రాజవాహనుఁ డెంతయు రహిని పెద్ద, వానికిడియెను పేర్వీరసేనుఁ డనియుఁ
జిఱుతవానికి విక్రమసేనుఁ డనియు, వింగులందఱు సంతోసమొందుచుండ. 55

చ. బుడుతలకిట్లు పేళ్ళనిడి ప్రోచుచునుండఁగఁ గొన్ని నాళ్ళక
య్యొడయనిముద్దులాఁడి మెయినుప్పతిలెం దెవులొండు; వెజ్జుల
ప్పుడుకలమందులెల్లఁ గొని పోయియొసంగిరి కానియించుకే
బాడవడదయ్యె మార్గ్మగము పొందినయట్లు వెలందిమిన్నకున్ 56

క. ఇట్టులు ఘోరపుఁ దెవులున, నెట్టెట్టో కొన్ని నాళులిడుమలఁ బడి మై
నట్టె! దిగవిడిచె; బుజపుం, బుట్టువుదొరముద్దరాలు పొగులఁగ వింతుల్. 57

గీ. అప్పుడేలిక తనజవరాలు వేల్పు, పట్టుఁ జేర నెడందనుబట్టు గాల్చు
ను తలపుటింగలంబునకోర్వలేక, తొయ్యలిఁ దలంచియిట్లు వంతఁ దోఁడంగ. 58

చ. "పడఁతిరో! తోడినీడవలెఁ బాయకయుండెడు దానవిప్డునన్
విడిచి సురుంగఁ గాఁదగునె వేలుపుటింటికిన్; నింక నెట్టు నే
నిడివిగఁ బొంగివచ్చుబలు నెంజిలిసంద్రము నీఁదుదున్; గటా!
యొడలుదొరంగకుండ నెటులుగ్మలినో! నిలుపంగనోపుదున్. 59

క. నీమేనన నామేనన, నోమగువా! వేఱుకలదె! యొక్కటి కాదే
నీమేనిఁ గానకున్నను, నామెయినిముసంబునిలుచునా? విరిబోణీ! 60

సీ. సకియరో! నామాటజవదాటియెఱుఁగవు బొంకులమారులపొంతఁ బోవు
పెనుబూటకపుమాటలను జెంతఁ జేర్పవు గయ్యాళిచెలులను గాంచఁ జనవు
కొలువుడు కాంద్రడ నెక్కుడు కూర్మిఁ బ్రోతువు కోర్కె మైననదలకుయ్యవింపు
కనుఁగొందువొక చిల్లిగవ్వ గాఁ బెఱసొత్తుఁ బరుసంబులాడవు పలువ నైన
వింతలంచును జెఱలంచు పీసమైనఁ, దలఁపవఁటనీదు డెందపుఁ దమ్మినకట!
పొందఁగలన టెనీవంటిపూవుబోణి, నువిదరో! యింక వేయిపుట్టువులకైన. 61

గీ. కనులపండువునఁ బుఁగింపునుబొనర్చి, యెలమియను మేడవాకిలితలుపుమూసి
మదిగాసెడు వెనుదివ్వియపట్టుపెట్టి, నన్ను నదఁ జేసిచనితివే వన్నెలాఁడి. 62

గీ. కటకటా! నోరెఱుంగని కందువులను, నమ్మి కొలిచెడునుడిగంపుఁ గొమ్మగముల
నసుఱులొక్కటిగానున్న యనుపిడగంపు, నదలిచి నెట్టు మదిగొల్పె వాలుగంటి! 63

మ. ఆనియుల్లెంతయుఁ గొందలంపడుచు నయ్యారంపుఁ గొల్లంటి మే
ల్గానముల్ చెయ్వులు వేమయిన్ దలఁచుచున్ లోలోఁగ మారిల్లుచున్
గనులన్ ముంతలఁ బోసినట్టులుగ నీర్గాఱన్వాగంబొందున
మ్మను శోనింగని యూఱడించుచని రమ్మంతుల్ కడున్బత్తిమై. 64

క. దిట్టతనంబున జేజే, గట్టును మేనలికమాడఁగలదిట్టఁడవీ
పిట్టులనుగట్టు చెడికడు, బిట్టుగ వాపోవఁదగునె వెంగలికరణిన్. 65

క. కటకట! రారే వెలుఁగా!, దిటవించుక లేక నీవదిగులొందినచో
నటమటముదీర్చిమముఁ జెం, గటఁ జేరిచియింక నెవరు కాతురొ? చెపుమా" 66

ఆ. ఇట్టి ప్రెగడలాడునట్టి చల్లనిమాట, లెల్ల శోనిమదికి జల్లెడంబుఁ
బోసినట్టి నీటిపోలిక వితగాఁగఁ, బెద్దమంతువలుకు నొద్దఁ జేరి. 67

వ. "అక్కటకటా! రాచుక్కలదొరా! వెక్కసంపుటిక్కట్టులకు మది చిక్కంజేసి నిక్కంపుఁ జెలివి తేటలు పీటిబుచ్చుట నీబోటి మేటికిం బాటియగునే? మేయితాలుపులకుఁ బుట్టుటగిట్టుటలు మొట్టమొదట నే కట్టిఁడి తామరపుట్టువు విన్నను వునబన్నియుంచెఁ గావునఁ బుట్టినవెల్లం గిట్టుట సాజంబు. శోడినీడపోడిమిని వీడక యనయంబు మిత్తి వెనువెంట హత్తియుండి తఱిఁగని పెట్టి యెట్టిబరవసంబుగల జెట్టులనైన నొక్కపెట్టునఁ బొట్టం బెట్టుకొని పోవుంగాని నేలకలంతపట్టు నట్టికట్టుకొని యుయ్యెలలూఁగనిచ్చునే. వేలుపుల తెరువును మేలమాడ నొకోయన నిబ్బరంబుగఁ బెఱిగిన గుబ్బలులకును; బుడమిపడఁతుకకు మొలనూలివడువున నడరుకడలికిని; గారులనాఱింట నెడతెగకుండఁ బొలు నేలులకును; గోరంపుఁ జెలమాటునుగూరుచు మిత్తి చెలువసం బులుపులుపరకలుగాక మానిసి పురువుల ననొక లెక్కయే. బాటల బాటసారులును; గడలిం బడవలమాలుములును; వెల్లువలం బుల్లలగుంపును; వేలుపు తెన్నున నీరుతాలుపుజాలును; గూడి వీడుజాడను గాపురపుఁ గడలి నాలుమగలు; నన్నదమ్ములుఁ; దల్లిదండ్రులు మొదలుగాఁగల బంధుగులు పొందుగఁ గొన్నాళ్లు కూడియుండి పిదప వీడుచుందురని పెద్దలుఁ త

ద్దయు వక్కాణించిన సుగ్గుల నాలకింపలేదే. ఇందులకై వగలం బొగలందగదు. కావున మగువయెడంగల తగులంబును దిగవిడిచి; బగబగరఁ బెడు బిగులును దిగఁ ద్రావి; తెలివి బివ్వియ డెందంబునం గ్రందుకొనం జేసి దొరి నగారాబు బొయ్యారికి నోరెపుఁగళ్లును; నీరును; నూవులును మొదలుగాఁగల పెఱచెయ్వులొనరింపు" మనవుడు నారాబొబ్బ మొకంబుకొంత నిబ్బరంబు నెమ్మదిఁ బ్రబ్బికొనంజేసి తన వన్నెలాఁడికిఁ బున్నియపు జగంబులబ్బుట కెన్నెన్నియో పెఱజగపుఁ గర్జంబు లొనరించి కొడుకులం గూఁతుం జూపెట్టుకొనుచు నెట్టెట్టొ మనుగడ గడపుచుండె నంత కొన్నాళ్ళకు.

ఆ. ఉన్నవాండ్రఁ జూచియుడుకొర్చుకొనకుండఁ, గన్నుఁ బ్రామికొడుకుఁగవ నెవం
డో, దొంగిలించి వేసురింగెఁ; దానెచొటికో, కీడుతఱిని మేలుకూడుటరిది. 69

క. వెతకుడుచుఁ జుదనకొమరుల, వెతపుటకై కడలకెల్ల వేగరిమూఁకన్
బతనమునఁ బంచు నెడయుఁడు, వితయయ్యెన్ వారలెంత వెదకినఁ దుదపన్, 70

ఆ. అపుడు రాచసింగ మారాటమును బొంది, తనయునుం గుకొమరులను దలంచి
కనుల వేఁడినీరు కాలువలై పాఱఁ, బట్టరాని వంత నిట్టులంటె. 71

సీ. "చిన్నారి పొన్నారి చిఱుతకందువులార! బలుపున్నియంబుల పంటలార!
కలువలనూడు వంగడపుఁ గ్రొన్నెలలార! గొనబైన రతనాల కొట్టులార!
కలుకులు మెచ్చు చక్కఁదనంపుగనులార! మురిపెంపు ముద్దుల మూటలార!
రాణనొప్పారెడు రాచయేనుఁగులార! దొరలేని నాపాలితోడవులార! (కడలు
పోయితిరె! యక్కటా! నాదు పొందు విడిచి" యనుచుఁ బలుమఱు వెతలొందు; నన్ని
కలయ బరికించుఁ; జలవోర్చుఁ; నలువఁ గీఱ, నెడదను దలంచి రాపడు వెడఁగుపగిది.

గీ. అంతపల్లాయనంబు వారరుగుదెంచి, పలుతెఱంగుల నూఱడింపఁ గఁగలంత
కొంతదిగఁ ద్రావి దిటవును గుదురుపఱిచి, యెట్టులెట్టులో పొద్దులు నెట్టుచుండె.

గీ. తప్పిపోయిన కుఱ్ఱలు తనకుమరలఁ, బొడపడక యున్నఁ దనయాఁడు బొట్టియునను
దనవిలాఁతి నొసంగి యల్లునిఁ గొమార్తెఁ, దనకడ నయుంచుకొనుటకుఁ దలఁచె ఱేఁడు.

వ. ఇట్లు తలంచి తన డెందంబు తీఱని కొందలంబున మునింగియున్న కతనంజేసి రా
చఱికపుఁ బనులపై నేవపాడమి; యవి యెల్లంవన ప్రెగ్గడలనిడఁబోవనతండంగు
లకియ్యకొనక తనయొడయనికి మరల పెండిలిపై నిచ్చయొదవించి వెనుకటియొడ
రులకు విడుమరగావింపనెంచి యిట్లనయె.

సీ. "కడిఁదికొండలములఁ గాటంపుఁ జీఁకటుల్ తొలఁగింపఁ జేటవెన్నెలనెలంత
సెరగులన్గోన-జెచ్చెరఁ యన్కలోనరింపబలితంపుగండ్రగొడ్డలి నెలంత
దోసంపుటసటపంచురుచున్న యదనునఁ జేయిచ్చిప్రోవనెచ్చెలి నెలంత
కథలేనిగడితంపుఁ గాపురంపువిలాఁతి నోడఁగూర్చినచుపఁ బెగ్గడనెలంత
యెడఁదనంటినయుడుకులవడినడంపఁ, జలువలనొసంగుపన్నీటికొలనునెలఁత.

చ. అలసటనొందిడయ్యు నెడనల్లననంచ తెఱంగుమీఱఁబ
జ్జకరుదెంచి; తావివెత చల్లెడుపైఁట చెఱంగునన్ మెయిన్
జలువలె సంగవీచుచును: జక్కెరపల్కులమించుతీయనౌ
పలుకులనాడిలోఁగలఁత పాచునదారయఁ బెండ్లమేగదా.

ఆ. కొలలనెల్లమాపుఁ; గొందలంబులఁ జోపుఁ, గొలము పెంపుచేసి గొనబుచూపు
నాలిఁ బోలినట్టిదాలియేగాక పే, ల్గొండు లేదుసుమ్ము దండిమగఁడ!

గీ. ప్రెగడవితమునహితవునువినిచి; కన్న, తల్లికైవడినోరెమెంతయునొసంగి;
పనులబానిసవలెఁ బాటుపడి; సుగంబు, వెలవెలఁ బవోలెఁ గూర్చును జెలువమిన్న.

గీ. మనువమగవానియొడలిలోసగమటంచుఁ, బ్రానుడుగులాడుచుండును గానఁ జూసి
లేనివాఁడారయఁగనఱమానిసిసుమి, రేవెలుఁగుపంగడపునిండు రేవెలుఁగ! ౪౦

గీ. కనుక నామాట కానుగాదనక! సోయ, గంపుగనియగు నొకవాలుగంటికేలు
పట్టి; మమ్ములసంతోసపెట్టి; నిలువఁ, బెట్టుమీయిల్లు; చెలఁగంగఁ జుట్టలెల్ల"

గీ. అనుడు నమ్మాటలకు నెదనలరి తేఁడు, మంజుభాషిణియనియెడుమగువనోర్తుఁ
పెండ్లియాడెనుగానియా వెలఁది మొదటి, పెండ్లమును బోలుగొనము లెవ్వియును లేక.

సీ. అనయమ్ము పెఱగీములను ద్రిమ్మరుచునుండు జంకదొక్కించుక బొంపటసను
బలుకుపల్కు నతనిబాసలు పెక్కులొనరించునలుక పెందముదోసములనొనర్చు
మగనిమాటను దాఁటమొగ మోటనొందను కల సేనిఁదలఁపడు కనికరంబు
పనివాండ్రఁ బురువులపగిదిని బరికించుఁ దన మేలె తాఁ గోరికొనుచునుండుఁ
దోడిచేడెలతోఁ గయ్యమాడుచెపుడు, గరువపడుచుండుఁ దనకున్నకలిమి నెంచి
యెంతవారల నేనియునీసడించు, మంచిచెడుగులెఱుంగకమ్మించుబోడి. 83

గీ. ఆజగాజంతతనయొడయనితలంపు, నెఱిఁగియున్నదిగావున నెట్టులైన
సవతికొమరితెనల్లుఁడౌ చంద్రవర్మ, కిచ్చి పెండిలిసేయింప నెంచికొనియె. 84

క. ఫలితపిమ్మట నాతని, నేలికయని పేరువట్టియెల్లపుడమిఁ దా
నేలుచుహాయిగ; సరినవ, లాలన్ మీఱంగ నెదఁదలంచెనసమునన్. 85

గీ. అక్కతంబునఁ దనమది వెక్కసంపు, టలుకగలదయ్యుఁ దేనియలొలుకఁ బైకిఁ
బలుకుచుండెనుదనమాఱుపట్టితోడఁ, గసవుగప్పినబలుబావికరణినపుడు. 86

క. తనచేరువదొరబుడుతకుఁ, దనయనుఁగుంగొమరితెసను దగు నొజ్జలతోఁ
డనుజదివించెనువిద్దియ, లనువుగ నాయొడయఁ డెల్లయరుసమునొందన్. 87

క. చదివెడునదనున నొజ్జల, కెదురుకఅపునట్లువారలెల్లచదువులన్
దుదదనుకఁ జదువఁ దొడఁగిరి, యదిరా! యనిచూప టెదలనబ్బురపడఁగన్. 83

ఆ. చదువఁజదువఁ దెలివిఁబొదలిరాయిర్వురు, విద్దెలందుమంచిబుద్ధులందుఁ
బొడమిరెపుడునాటిపోనిసంగాతమన్, దివ్వెహొంతమునలనివ్వటిల్లె. 89

సీ. చదువులుచదివిరా మొదటివేల్పే నియుననయంబుఁ దలవంచుకొనకయున్నె
కబ్బంబుఁ గూర్చురాకలుఁగుపుట్టునోనిరాబారియేనియుసిగ్గుపడకయున్నె
పిణియల్ మీటిరా వినుచూలిచూలియేన్ గిడిగిళ్లులొనరింపఁగడఁగకున్నె
బవరంబొనర్చిరా బంతితేరుల రేని పట్టికేలియుబీతుపుట్టకున్నె
యెల్లవిద్దియలకువీరె యెల్లయనుచు, నందఱును వేయినోళ్ళఁ గొండాడుచుండఁ
బురుడులేక చెలంగిరా పుడమిఱేని, యనుఁగుఁ బొట్టియుఁ బడవాలుఁగనినపట్టి. 90

గీ. ఇట్టుకొన్నాళ్లుగడచినయిబ్బడియలసు, జిఱుతతనమించుకించుకతొలఁగిపోయి
యెల్లసుగములకెల్లయెయెసఁగెడునెల, జవ్వనము మొలకెత్తఁగఁ జాగెనపుడు.

సీ. కలువరేకులకువంకలనొత్తుకనుఁగవఁ దనిసిగ్గొకించుకగనిసియాడ
నలఁతిలేనగవువెన్నెలగుంపులెంతయు మోము కల్వలకొనిముసురుకొనఁగ
మురిపమింతయులేనిముగుదలేఁబలుకులఁ జిన్నిపూఁదేనియల్ చిందుచుండ
జెలువమన్మిన్నేటియలలలోయనంగ నూగారుతోడనెతఱులలమికొనఁగ
వేల్పురాటాలనెఱిసురుల్ వెన్నఁబుచ్చ, నడలబెడఁగున నేనుంగునవ్వుచుండ
నాఁడునాఁటికిమేల్జవ్వనంబుమిగుల, కొనలుసాగఁదొడంగెనక్కొమ్మమేలికిని. 92

ఆ. చెలువురూపుగొనినచెలువున; బంగారు, పతిమయుసుఱుదాల్చుపగిది; మెఱుపు
పుడమినిల్చినట్టివడువున; నక్కొమ్మ, జవ్వనమునమిగులజానుమీఱె. 63

సీ. మోముసింగారంపుమున్నీటఁబొడమిన తెలిదమ్ములట్లకన్నులుచెలంగెఁ
జందురునందున్నకందుమాదిరిమొగంబున నూగుమీసాలుపొలుపుమీఱె
నలరువిల్దాలుపుకోలువుకూటపుఁబీటపడువున ఱొమ్మెంతొ వెడఁదయయ్యె
నేనుంగుతొండంబునెక్కసక్కెములాడుపోలికఁ గేల్దోయిపొడవుసూపె
నెలుఁగుమబ్బులరవలినిగెలువఁజాగె, దిట్టఁదనమెంతయునుమదిఁబట్టువడియెఁ
గూర్మిదళవాయికొంచినకొమరునికిని, దలిరుపాయంబుగలిగెడుతఱినినంత. 94

చ. వలపులపట్టుకొమ్మ; తెరువర్లకుబెబ్బులి; జాజికొమ్మకుం
దలఁపనికీడు; తుమ్మెదలదండునకుందొలినోముపంట; రా
చిలుకలమూఁకకిమ్ము; పెమచెట్లఁజిగుర్పఁగఁ జేయుసామి; కో
యిలగమికాటపట్టు; చెలువేమననామనివచ్చెనయ్యెడన్. 95

సీ. రాచిల్కలకునక్కరంబులనభ్యసంబొదవింపవచ్చిన వెజ్జనంగఁ
గెంపుకన్నులుఁగురాగుంపువాకట్టుల విడిపింపవచ్చిన వెజ్జనంగ
మోడులనంటినముసలితనమెల్లఁ బాపవచ్చిననిరాబారియనఁగఁ
బాలయల్కఁగలయాల్మగలచేరువనుగూర్మి గలుపవచ్చినచెల్మికాఁడనంగ

వెలఁదివిడిచికలంగెడువేటకాండ్రు, బొబ్బలిడఁజేయు పెనుగుండు దెబ్బలానఁగ
చెల్లవారలమనములకు నెలమినొసఁగు, నామని దెలంగమిగులసొంపావహిలఁగ. 96

ఉ. పండినయాకులూడ్చిపరువంపుఁ జిగుళ్ళను దాల్చి చెట్లుక
వ్వండమునొందర్చెఁ; గానయను పైపలియామని తోనిరాకరున్
నిండుతమింజెలంగికడు నేర్పుగఁ బ్రాఁదొడవుల్ విసర్చుచున్
మెండుగఁ గెంపుఁటానగలమేనను దాఁగయినేసెనోయనన్. 97

సీ. బట్టలై పులుకానిపిట్టలగ్గింపఁగోయిలకూఁత బూరకొమ్ములుగ మొరయ
జిగురుటాకులులాలుజెండాలచాలుగ నెల్లకుమ్మొదదిమ్మువెల్లువలుగ
మొగిలిపూరేకులుములుకులగనిగాఁగ వలిగాలియులివు బేరులుగ వఱలఁ
దనకుదగ్గఱచుట్టమెతనరునలరు. విలుదారనుగూడిసంపెగవిరుల తేరి
నెక్కి తెరువర్ల నేఁచఁగ నెదఁదలంచి, దాడివెంచేసెనామని దోఁడుహాళి. 98

గీ. అడవికన్నెకు నామనియొడయనికిని, బెండిలియొనర్పనదనను వెలఁదిమిన్న
యుడినము త్రెంపుఁబ్రాలననడరెఁగాన, నెల్లెడలమల్లెమొగ్గలు పెల్లుగాను. 99

సీ. చిలుకలపలుకులెతొలినుడువులుగాఁగఁ బలు మొగడలు సేసఁబ్రాలుగాఁగ
తేఁటులరొద పెండ్లిపాటలగమిగాఁగ నవజొంపములుదోరణములుగాఁగ
గలికికప్పురపుఁదిప్పలుతిన్నియలుగాఁగ బుప్పొడుల్ గందంపుఁబొడులుగాఁగ
దలఁబ్రాలుమల్లెపువ్వులకూటువలుగాఁగ దీఁగపూఁబొదలుపందిరులుగాఁగ
మిపులవ్రాచినమోదుగుపువునివాళి, పళ్లెరముగాఁగ; వలికరువలినిగదలు
చెట్లమ్రాఁకులుబేరులై చెలఁగఁ; గాన, చేడె నామనిదొర పెండ్లియాడెనపుడు.

గీ. మున్నె పోయినవలపులు పొడమెమఱలఁ జెట్టులకుఁ; గెంపుకన్గలపిట్టలకును
జెడియెఁజిననాటికావులచెలిమియపుడె, జగమునకుఁబర్వెనొకవింతజవ్వనంబు.

క. అడవియనుపడఁతియలరను, కొడుకునుగనెనన్నమాటగుప్పౌనవినియ
వ్వ[illegible]ల్లలనిడఁదొడఁగెను, గడుసంతసమునను గ్రద్దుకానుపులెల్లన్. 10[illegible]

సీ. గుజ్జుమావులమీఁదఁ గూర్చుండి చిలుకలు విరివిల్తుశాస్త్రంబు విప్పి చదువఁ
గడిమిచెట్టులఁ గెంపుకంటు లింపుగఁ బాడి వలఱేని నిదుర మేల్కొలుపుచుండ
జాజిపూఁబొదలలో జమిలిముక్కాలులు తియ్యవిల్కానిపద్దెములు చదువ
సంపెఁగక్రొంబావుచప్పరంబులఁ దెలిపులుఁగులు మరుపాట చెలఁగి పాడఁ
జలువల నెసంగు వలికరువలి నిసుంగు, చెఱకువిలుదొరరాక మచ్చికను నొడువ
వేడుకల కెల్ల నెల్లయై వెలయుచుండెఁ, బూవుఁదోఁటలు గడితంపుఁ బొలుపుమీఱి.
సీ. జముకడపడఁతుక కోమరుఁడై కొనయున్సిరిపెంపఁ బొదరిండ్లఁ బెరిఁగి పెరిఁగి
తేఁటిబోటుల జోలపాటలఁ గడుఁ జొక్కి తీఁగెయుయ్యాలలఁ దూఁగి తూఁగి
తమ్మిపూఁజెఱువుల కమ్మబూఁదేనియ లానుచు జలకంబు లాడియాడి
కడు నెమ్మదిని నడకలయందుఁ దలకూర్చి పుప్పొడితిప్పలఁ బొరలి పొరలి
చిన్ననాఁట నెమిక్కిలి చేవగలిగి, తెరువరులఁ బట్టి పీడించు తెఱఁగెఱింగి
సాదనయొనర్చు చామనిసామియాన. మరుని చెలియై మెలంగుఁ బెమ్మెర నిసుంగు. 105
వ. ఇట్లెల్ల యయ్యుల్లంబుల కింతంతనరాని సంతసం బొదవించుచు ననకారు సాఁగుచున్న యదనున.
సీ. తొలకరికల్కిపుల్గుల నెన్నడలదిద్దు మెట్టదమ్ముల జిల్గుమట్టెలలర
నీలికల్వల డాలు డీలు సేయఁగఁ జాలు కనుఁగవ నఱసిగ్గు గడలుకొనఁగఁ
జిందంబు నోగినవ్వానందంబు గలకుత్తి కనుముత్తియపుఁ బేర్లు క్రాలుచుండఁ
దలిరుటాకులఁ బోలు కలికికైదమ్ముల విలువటొల్గల యుంగ్రములు చెలంగ
నసముకౌనునకొడ్డాణ మందమొసఁగఁ, జెవులకును గమ్మలొకవింత చెలువుగూర్పఁ
బుడమియొడయని గారాబుబుడుత వచ్చెఁ, బూవుఁదోఁటహొరంగును బొడగనంగ.
ఆ. ఇట్టులొక్కరితెయ నేతెంచి యాయింతి, మిన్నయొక్క పొన్నగున్నపొంత
వెన్నెలదొకటాలతిన్నెపైఁ గూర్చుండి, కొంతయలఁత దీర్చుకొనుచు నెదుట. 107
సీ. విరితేనియలతీపు వేడ్కఁ గొంగ్రొవ్వఁ జూపు బలితంపుఁ దేఁటిబోటుల హొరంగుఁ
బండ్లగుత్తులు దుల్చి వగ కొంగ్రొన్నోగిఁ బిల్చి వివిచూపు రాచిల్కసుకల పొలుపుఁ

జిగురులఁ దమకిచ్చు చెలిమికాండ్రను మెచ్చు చెలువంపుటాఁడుకోయిలల సొగసుఁ
దమ్మితూఁడు లొసంగు నెమ్మికాండ్ర బెడంగు తలఁచు రాయంచ తొయ్యలుల హౌసు
గాంచి; తమి మించి; యొలమి నగ్గించి. "యరరె! చెఱకువిలుకాఁడ! నీపనుల్ చిట్టకములు
రెంటి నొక్కటి చేసెడు దంటతనము, నీకకలద" నికొండాడె నెలఁత మిన్న. 108

గీ. ఇట్లు కొండాడి "కోరిన యెమ్మెకాండ్రఁ, గలసి దొరలేని సుగములఁ గాంచుటకును
బులుఁగులే మేమి చేసెనొ పున్నియములు, బత్తి వెలయంగఁ దొల్లింటి బాములందు. 109

గీ. అట్టి కలిమికి నేనోఁచనైతి నకట, తండ్రి నెనరేది నామాటు తల్లి పలుకు
వీనులను జొన్ప నొక్క వేడఁగునకును, బలిమి మైఁగట్టి పెట్టఁగఁ దలఁచె మదిని.

సీ తలిదండ్రులాడు పల్కుల కియ్యకొంటినా దొరబిడ్డపైఁ జెల్మితోఁ బఁగవలయు
మదిలోని కోర్కి తెల్పుదు నయ్యకంటినా మేరమీఱిన సిగ్గు నోరునొక్కు
ననుఁగు నెచ్చెలులకు వినుపింతు నంటినా వెలిసుబ్బునోయన్న వెగడు మెండు
ఎడఁదకు వలవంత నడఁగింతు నంటినా వలఱేఁడె నాగుట్టు బయటఁ బెట్టుఁ
బిన్ననాఁటనుండి విజయసారుని మీఁద, జెలిమి వలపుతీఁగ తలఁపు మడిని
బాదలఁ జేసి యిపుడు పురువు గొట్టెడు తటి, కాంచి సైచు టెట్లు! కాచు టెట్లు!" 111

అ. అనుచుఁ దనదు డెందము నగ్గలపుఁ గొంద, లంబు నొందితన తలంపు నెట్టు
లైనఁ దీర్చుకొనుటకంకిలి లేకుండు, ననువు నరయుచున్న యడను నందు. 112

సీ. తన తేజుచే జగంబునకు బంగరు వన్నె గలిగించు మినుమానికంబు వోలె
నిద్దంపుఁ బండువెన్నెలల చేఁదనియించు దొరలేని నిండుచందురుఁడు వోలెఁ
గ్రమ్మిన పొగ నొక్కకడఁ ద్రోచి వెలుఁగొందు సతనాలుకల వేల్పుసామి వోలె
పలపుగుంపుల నాల్గువలఁకుల వెదచల్లు గొనబైన క్రొమ్మావిగున్న వోలెఁ
జెఱుకుపాలకుఁ జవులను గఱపఁ జాలు, కులుకుపలుకుల నలరు రాచిలుక వోలెఁ
జెలువు మీఱెడు దళవాయి చిన్నబిడ్డఁ, డల్లనల్లనఁ బూఁదోఁట కరుగుదెంచె. 113

క. అరుదెంచి చలువ పూఁజ, ప్పరముల నడయాడి; పాఁక పందిరుల కడన్
దిరిగి నెలతాలు దాపిన, యరఁగలు పరికించి; యరుసమందుచు నెదుటన్. 114

సీ. పెనుమానికములుదాఁపినహొన్ను బొమలకు వెలలేనితనరూపువేల్పుగాఁగఁ
బలుకాసిపులుఁగుగుంపులకెల్లఁదనపల్కు మంతుకెక్కినమేలుబంతిగాఁగ
జడిజాలిపిట్ట సెన్నడలకుఁదననడయొఱపు నేర్పెడిమేటియొజ్జగాఁగ
గందంపుమలమీఁదికమ్మతెమ్మెరలకుఁ దనయూర్పుచిఱుగాలితల్లిగాఁగ
మిసిమిఁదులకించుతొలుకరిమెఱుపనంగఁ, జికిలిచేసినవల జాని చిలుకనంగఁ
దిరుగుచుండెడుపగడంపుదీఁగెయనఁగఁ, బూవుదోటనువెలయునప్పొలతిగనియె.
క. కనియల్లనఁజెంగటికిం, జనికన్నుంగవనుమిగుల జాల్వారెడు నీ
టిని జెఱఁగునఁదుడుచుచుని, ట్లనియెన్ డెందంపుఁదమ్మినంటినకూర్మిన్. 116
సీ. "తలగాముఁరాయండు తారసించిననాఁటి నెలపోల్కి నెమ్మోము పొలుపుతఱుఁగఁ
బూఁదేనెనిండినపొందమ్మిలోయనఁ గనుఁగవనీళులుగడలుకొనఁగ
నల్లనల్లనవ్రాలునల్లమబ్బోయనఁ జిన్నివేనలివీడిజీరుకాఁడఁ
దనిగాలిఁగదలుచక్కనిపూవుఁదీవియ వడువుననెడమేనవడఁకుఁగదుర
నొడలనుపదాఱువన్నెపసిండికరఁగి, కాలువలుగట్టెనోయనఁగడిఁదియయిన
చెమ్మటలుగ్రమ్మ; నీవిట్టులుమ్మలింపఁ, గతమదేమొకో తెలుపుమాకలికిమిన్న.
చ. చెలువరో! యొక్కరాచబలు సింగవుగాదిలిపట్టివీవు; నీ
పలుకులకీఱతాఱలుగఁబల్కెడువారుహులిక్కి; కన్నుస
న్నలనుమెలంగుచుండుదురునమ్మిచెలుల్; కతమేమివంతకున్!
గలతెఱఁగెల్లనాకిపుడుక్రన్ననఁదెల్పవె; యేనులాఁతినే. 118
చ. చెలియరో! తల్లిదండ్రులకుఁ జెప్పనికందువలయిననాదుపాం
తలకరుదెంచి; తమ్ములపుఁ దావిగుబుల్కొనదండనిచ్చి; వీ
నులనిడుచుందువర్మిలి; ననుంగుఁజెలీ! యిపుడేమిదోసమున్
జలిపితిఁదెల్పకుండుటకుఁ; జానరో! నన్నెడసేయఁబాడిరే" 119
చ. అనవుడురాచకూఁతురెదయందలికొందలమూఁగియిట్లనున్
"వినుమొకగొప్పముప్పొదవె; వేసటకోర్చిపిన్ననాఁటిచె

ల్మినిమదినెంచినీవుతగు మేలొకఁడిప్పుడొనర్చితేనిద
ప్పనుజెలికాఁడ!” నాఁజిగురుబోణికినద్దొరబిడ్డఁడిట్లనున్. 120

చ. అడిగినబొందిఁగల్గునుసుకైననుగొంకకచేనిడంగ; నీ
యుడిగముబంటుచందమున నోరిమిమైననయంబుసల్పు; ది
ట్టఁడనయియేనునిల్వఁగనెడందనుగొందలమందనేల? నో
పడఁతిరో; గొరనెక్కుచిలు పంచలఁదూఱెడుదానిచాడ్పునన్. 121

చ. తడయకతెల్పు; చేయఁదగు దానినిజేసెదఁ; గాలుచిచ్చునన్
బడుమనికోరినంబడెదఁ; బట్టెదసింగపుగున్న నేనియున్;
గడలినిమూఁకుమన్ననిదె గ్రక్కునదూఁకెదఁ; బాపఁడౌనిబ
ల్పడగలనున్నమానికము లంగొనితెమ్మనఁబోయితెచ్చెదన్” 122

క. అనవుడురాకన్నియమది, వనటందిగఁద్రావిలోనవజలెడవలపున్
గనుఁగవవెలిబుచ్చుచుని, ట్లనియెన్దళవాయిబిడ్డకారడమొదవన్. 123

క. “కలఁడొకయల్లుఁడునామా, ర్తలికాతఁడుమొఱఁకు; తులువతనపుఁబనులకుం
బలియుఁడు; కల్లలకిలు; దొం, గలకొజ్జలు; జూదగాఁడు; కట్టిండిసుమీ. 124

క. పొట్టతెగఁగోసిచూచినఁ; గట్టా! యక్కరముసున్న; గడితపుదివ్వెన్
బెట్టివెదికించినబొడ, కట్టగుఱుంతైనఁజెలివిగాదిలిసకుఁడా! 125

సీ. ఇనుపగజ్జెలతల్లియెలమిఁజిందులుద్రొక్కువెడఁదయౌనెమ్మోమునడుమనెపుడు
అగ్గిగుండంబులనెగ్గులాడుకన్నుఁగవచంద్రనిప్పుకల్గ్రక్కుచుండుఁ
బెనుతాడిచందానఁబెరిగిననెమ్మేను పూచినబూరుగుపోల్కిఁదనరుఁ
జిట్టవెండ్రుకలొప్పుసిరమునుబొడగన్న బూతాలఁజేఁడనుబుద్ధిపొడముఁ
బాయమారయనలువదిపైనిరెండు, కాల్చిపరికించినను లేదుకనికరంబు
కోడిగంబాడుగొనములఁగొండమన్కి, నడవిమెగమైనమంచిదాచెడుగుకన్న.

ఆ. పేరుచంద్రవర్మ; పెద్దలుచీమకై, వడిగడించినట్టిపెకమెల్ల
వెలవెలందుకలకువెచ్చించిజోగియై, కూడులేకయిపుడుకుందుచుండె. 127

చ. మడుఁగునుబోలువంగసము మైలయొనర్చి; కొలంబువారిలోఁ
గడుఁతలవంపులంబడె; చౌకాటపుఁగీరితిపీటిపుచ్చి; యొ
ద్దడివెతఁగన్నవారలను దప్పకవేఁడుచుఁ; బ్రొద్దులెట్టులో
కడపుచునున్నవాఁడతఁడు గాటపుసెవ్వగనానగండయై. 128

ఆ. వానిఁదెచ్చియొక్కమానిసిఁగావించి, పేర్మినన్నొసంగిపెండ్లిచేసి
యతనిపేరఁబుడమినంతయుఁదానేల, దలఁచెసవతితల్లితండ్రిపిదప. 129

వ. ఇట్లు తలఁచి నిన్న నాచెన్నఁటింబిలిపించి యొన్నెన్నియో రాచిన్నెలుతిన్న పఱిచి
నాకన్నతండ్రియగుమన్ను ఉడుతనపోగునందగులుకొనినవాడగుటంజేసి యాతని
చెంతకుంగొంపోయి యాకట్టిడింగట్టెముట నిలుచునట్టుకట్టొనరించి జగజెట్టియని
యు; జెట్టిదపుజివ్వల నెట్టిదులనైన బొట్టక్రొవ్వుమట్టుపెట్టి చాపకట్టుగాబడఁగొ
ట్టజాలినదిట్టయనియు; బుట్టని బొట్టియలకు బేళ్లువెట్టి; చీకునకుజేగపుట్టించి; గో
రంతలు కొండంతలుచేసి; మాటల తేటలఁబందిళ్లువెట్టి; నోరఱుగ నేమేమియో
నూఱి చెవికెగఁబోసి యాముసలి బడుగుమీఁద మిక్కుటపుటక్కటికము నె
క్కొనంజేసెనంత. 130

సీ. గట్టుమన్కికిసీసకంబుపెట్టినయటు గుడిసెకుమేల్కట్టుగూర్చినటు
బొండుమల్లెసరంబుబోడికినిడినట్లు కాకిముక్కునకెంపుగట్టినట్లు
మసిగుడ్డలోపలమానికంబిడినట్లు సలుగుమేననుగందమలఁదినట్లు
వెండిపళ్లముఁదెచ్చివేఁపిపైనిడినట్లు ముఱుకచీరనుజరీయదికినట్లు
పిల్లిసిరమునబలుదివ్వెపెట్టినట్లు, తండ్రినామాఱుతల్లిబోదనలనమ్మి
పరువుమాలినయాచంద్రవర్మకిపుడు, కట్టిపెట్టఁదలంచెసంగాతకాఁడ! 131

గీ. అలివలఁజిక్కియున్ననాయనుఁగుఁదండ్రి, కిడితగదటంచునుడువువారెవరు! నేనె
నుడువదొరఁకొన్నచోఁదనపడఁతిపలుకె, పాటిసేయునుగానినామాటవినఁడు.

ఉ. కావుననట్టిబెట్టిదపుఁగాఱియపుట్టకమున్ననాదుమేల్
త్రోవనునీవుఁజెల్పఁదగుతొయ్యలులెవ్వరులేమిఁజేసి నే

నేవినిపింపఁగావలసె; నిక్కముడాఁపఁగ నేల? నీపయిన్
నావలపెల్లఁజిక్కె; నిఁక నన్నుఁదమిందరిఁజేర్చి ప్రోవవే. 133

సీ. చెలిమిఁ కాడవునీవ; చెలిమికత్తియవీవ; వెలలేని నాపాలివేల్పవీవ;
యారాటములఁదీర్చునట్టిసామివినీవ; దొరలేనియనుఁగుబందుగుఁడవీవ;
యెలమికన్నల్వలకిచ్చుక్రొన్నెలవీవ; తలఁపుఁదమ్మికి వేఁడివెలుఁగునీవ;
పెనుకోర్కెలనొసంగుపెట్టుఁజెట్టవునీవ; బలుపున్నియంబులసామివీవ;
యెల్లజగములునీవ; నాయుల్లమీవ, వెలియుసుఱునీవ యెదఁగల్గువేడ్కనీవ
పలుపలుకులేల? నమ్ము నాబ్రతుకునీవ, మదిముసుఁగువెట్టనేల? నామరుఁడవీవ.

క. నినుఁగానియట్టులుండిన, ననురమ్మనిచేరఁదిగిచి నాకడఁగండ్లె
ల్లనుబాపువారలెవ్వరో, వినిపింపవె నాదుపాలి విరివింటిదొరా! 135

చ. దురముననిల్చిమార్తురనుగ్రుంచి; యొడల్ విగనాడనీసులం
డ్రిరహిని నాదుతండ్రికినిడెన్మొయి; నీవునునన్ను నేఁచున
వ్విరివిలుకానిఁదోలి; మెయివేయొసఁగంగదె; యట్టుకానిచో
వెరవిఁక లేదుసూ; మరుని వేఁడిమివాపికొసంగనెచ్చెలీ! 136

ఉ. చిన్నటనాఁటనుండిమనచేసిన నేస్తపుబల్మినిట్లుసి
గ్గన్నదిమాని; తెంపుమెయినాడినమాటమఱొక్కమాడ్కిగా
నెన్నఁగబోఁకుమీయెడఁద; నీయెలప్రాయమదెల్లనీకు నే
జన్నియపట్టితిన్మరుఁడె సాకిరిమాటలువేయు నేటికిన్ 137

ఉ. ఇందులకీవొడంబడక యిట్టటులాడితి వేని దేఁకువన్
బొందియనిప్పుడేకటిక పూవిలుదాలుపుపాలుచేసి; నీ
పొందునుబొందుదారినిఁక ముందటిబాములనైనఁగాంచి; నా
డెందములోనికొందలముడిందనినుండమిఁగేలువట్టెదన్" 138

ఆ. అనుడువిజయసారుఁడబ్బురమందుచుఁ, బాలఁతి తెగువమదినిబొగడి; యామె
వలపుతీఁగగట్టిపరికింపఁదలపోసి, యిట్టులనియెఁగూర్మియుట్టిపడఁగ 139

ఉ. "వింటిమిఁ నేఁడు నీవలన వింతలు క్రొత్తలు; చాలుఁ జాలు వా
ల్గంటిరొ! రిత్త నెంజిలిఁ గలంగుట పాడియె తెల్విమాలి నీ
వంటి వలంతి; యింటఁ గల వానిని వీసర పుచ్చి మేటి రా
దంటలు పల్వురుండఁగను దండను జేతురె రి పేదనొక్కనిన్? 140

ఉ. సింగపుఁ గన్నియ యుంగొనఁగ సింగపురాయని కొప్పుఁ గాక చే
నుంగున కెట్టులొప్పెడు ననుంగుఁ జెలీ! మది బీఱువాఱుటన్
వెంగలి వాచుఁ దోఁచినది వేమఱు నాడుచునుంటి వంతలో
నంగడ ముట్టు నేతలఁపు నంగల కోరిక లెల్లఁ? దొయ్యలీ! 141

సీ. అలరు క్రొంబూవుతావులఁ జల్లు చెవ్వాని యసమముజ్జగముల నలమికొనియె
మలవిల్తు కంటిమంటల నవ్వు చెవ్వాని దినుసుమీఱిన తేజు దెసలఁ గ్రమ్మె
గలనమాతుఁ గరకుత్తికలఁ ద్రెంచు చెవ్వాని వాలు మేల్ డాలునఁ గ్రాలుచుండెఁ
గనువిప్పుదొరఁ గోడిగంబాడు చెవ్వాని యొడమి నిర్వేదల నోముచుండెఁ
నట్టి నెఱరాచజాబిలి కనుఁగుఁ బట్టి, వకటకట! పోలుపొందెఱుంగక కరంబు
పేదతనమున వెతలొందు వెడఁగు నన్నుఁ, గేలుపట్టిన నీకేమి మేలు గలుగు? 142

సీ. నీయయ్యకొలువులో నెలఁతలతలమాని కమ్మరమ్మను పెంపు వమ్మువోవ
నిలువేల్పుగా నిన్ను నెంచి కొల్చుచునున్న చెలిమిబోటుల మోము చిన్నవోవ
నెల్లవారలు నిన్ను నేలిక కఱచేతి నిమ్మపండను మాట నీటఁ గలయఁ
గసటెఱుంగని నీదు కడిదివంగసమను మడుఁగుఁ బుట్టమునకు మైలసోఁక
బందుగులలోనఁ దలవంపుఁ గ్రందుకొనఁగఁ, బదుగురును గాంచి నవ్వి నవ్వటలు గొట్ట
సూడులందఱు వ్రేలెత్తి చూపనకట!, పేదననుఁ బెండ్లియాడిన లేదు మేలు. 143

ఆ. చమురు లేని దివియ చందానఁ జక్కఁగా, నీకు నాకుఁ జెలిమి నివ్వటిలదు
నీటఁ గంచరయులు నేలఁ గలంబులు, నడుచుటరిది గాదె పడఁతిమిన్న. 144

చ. ఎనపటిలేని నెయ్యమున కెద్దడి తోఁ బగవానికై వడిన్
పనటలఁ బెట్టి; నిల్కడను బాపి; చిరాకును బెంచి; నెమ్మదిన్

దనరెడు తేఁకువం దతిమి ; తాలిమిఁ దూలిచి ; దానితావునన్
గినుకను నిల్పఁ ; బిమ్మటను గీడులు పెక్కొదవున్వెలందిరో! 145

చ. వగలకుఁ గాపురంబు ; పగవారలఁ దాఁ గలిపింపఁ దోడు ; బం
ధుగులకుఁ గిన్క ; నేస్తులకుఁ దోడ్పడలేనికడింది వంత ; యా
ల్మగలకుఁ గల్లుపెన్మరులు మాపెడు బెబ్బులి ; తెల్విదివ్వె పె
ద్దగ నొనరించు తెమ్మెరగ దానిఱుపేదఱికంబు పైదలీ! 146

సీ. కలమాటనుడివినఁ గల్లగా నెంతురు చెలికాండ్రు పిలిచినఁ బలుకరండ్రు
తనవారిలోపలఁ దలవంపుతలకూడు నిల్లాలు మాఱుమోమిడును గినుకఁ
గడగండ్లు విడువక కాపురం బొనరించు మేలుగోనంబులే మెఱయకుండు
నొరులు చేసినతప్పులొక్కట తలఁ బడుఁ జెడుగోనంబులు వచ్చిచేరు నెఁడద
నాఁకటికి నడ్డుపడువారు ; చీఁకటికిని, దోడుపడువారలేవంక దొరకరండ్రు
గొప్పవారలకడ కేగఁ గొంకవొడము, లేమికెనయగు వెతమఱి లేదు పుడమి. 147

క. తలిదండ్రుల పేర్మి ముడికెన్, వెలియైనా బోఁటికటికి పేదను దమీఁ బెం
డిలియాడి యక్కటక్కట ;, పొలఁతీ! నీవేమి మేలుపొందెదో చెపుమా. 148

గీ. ముందుగా లేవడిని వెతలొందిపిదప, సిరులవలనను సుగములఁ జెందవచ్చుఁ
గాని ముందుగఁ గలుములఁ గాంచిపిదపఁ, బేదఱిక మొందు టెంతయు వెక్కసంబు.

గీ. కాననీవెట్టితలఁ బులుకట్టిపెట్టి, బలిమిఁ గలుములఁ జెలఁగురా నెలకొమారు
నొక్కరుని నీకు నచ్చినచక్కనిదొర, వెలఁదిరో! కేలుపట్టుమా వేడ్క" ననుడు.

సీ. వేవినతఱిని వెల్వెలవాఱు నెఃనూడ్కి నునుమోమునను విన్నఁదనము దనరఁ
దమ్ములఁ గ్రొందేనె త్రావి వెల్వడు తేంట్ల కరణిఁ గాటుకనీరు కనుల జాఱ
వలపుగుబ్బలి కూఁదివడ గాలివడువున ముకుఁ గ్రొళ్ళ నిట్టూరుపులు చెలంగ
వెన్నెల ఉనిపైకొన్న చీఁకటులన మోమున నెఱికురుల్ ముసరుకొనఁగఁ
జెమ్మరవడంపు విరజాజితీఁ గపొల్కఁ, గదలికలు బంగరపుమేనఁ గడలుకొనఁగ
బులుకుపులుకు నదళె వాయిబుడుతఁ గాంచి, యాగెలుంగున నక్కొమ్మ యిట్టులనియె.

క. "తొలకరి మెఱుపుందీవల, దలఁగలుములు నిముసమున నవచ్చుం బోవుం
జెలికాఁడ! వానిఁ దిరమని, తలఁచుట కన్నను వెడంగుఁదనమున్నదియే. 152

గీ. తులువకేన్మంచియదనునఁ గలుగుసిరులు, కానితతిమంచివారికేఁ గలుగకుండుఁ
గలిమి కుప్పొంగి; లేమికిఁ గ్రుంగి తనొందఁ, దగదటందురు చదువరుల్ జగముగండ!

చ. కొలఁదిఁద్రోవఁజూపుఁ; జెడుకోరికలన్మదిఁ జొన్పు; నిచ్చలి
చ్చలుగరువంబు రేఁపుఁ; గానసాగఁగనీయక బత్తిమాపుఁ; బె
ద్దలయెడనమ్మకంబుఁ గడుదవ్వగఁజోపు; నెడందఁబున్నెపు
న్వలనికిఁబాపుఁ; గల్మిచెలివాఁడిమగంటిమిఁ జూపి నెయ్యుఁడా! 254

చ. కనుఁగవకింపుగానిపురఁగల్గఁగనీయదు; పెంచు నాసలన్;
గనుపడనీదు పెద్దలను; గల్గలకిల్లొనరించు నెమ్మదిం;
బొనరుచులేని గ్రుడ్డితనమున్ జెవుడున్ మొయిదారికక్కటా!
వినుసిరిచానకర్జములు వింతలు గావె యనుంగునెయ్యుఁడా! 155

ఉత్సాహ. తెలివిమాలినట్టివానిఁ దెల్విగల్గువానిగాఁ
గొలములేనివానిమంచి కొలముగల్గువానిగా
బలిమిలేనివాని గొప్పబల్మిగల్గువానిగాఁ
గలిమిచేసెసల్పుచుండుఁ గాదె చిట్టకంబుగాన్. 156

చ. వెలచిగురాకుబోఁడివలె వెక్కసపుంబలుకూటకంబులన్
జలిపికడిందికొందలపుసంద్రమువంబడవైచి పోవుని
కలిమివెలందుకన్నతముగానెఱనమ్మెడువానికన్నవెం
గలియొకఁడుండునా! పుడమిగట్టిగనారసి మాడుపామదిన్. 157

ఆ. సిరులు హెచ్చెనేనిఁ జిక్కులు హెచ్చును, సిరులు హెచ్చకున్నఁ జిక్కు సున్న
సిరులుగలిగియుంటె సేమంబొ! లేకుంటె, సేమమో! తలంపు దెలిసికాఁడ!" 158

క. అనిపలికి "సంగడీఁడా, విను" మని మతియిట్టులనియెఁ "బేదఱికము సం
దునుమానుసులకు నరసినఁ, గనుపట్టుం గొన్నికొన్ని గడితపుసుకముల్. 159

సీ. బలితంపులోనిదాయల పెంపునడగించుఁ గడుపున్నియపుదారి గానిపించు
దయ్యంబునయంబుఁదలఁగట్టొనరించు సెనలేనికనికరం బెడఁదనించు
దురుసుపల్కులు నాల్కతుదఁ జేర్పనదలించు నోర్మిఁగల్గెడు మేళ్ళనుగ్గడించు
గరువంపుబలుబూచిఁ గడలకుమఱలించుఁ దెలిసినవారిపొంతలకుఁ బంచు
విందులందుమిగుల పేరిమి వెలయించుఁ, దలఁపునసునుజాలఁదనివిఁ బెంచు
సేవగింపఁదగునె లేవడిమనకిన్ని, సుగములొసఁగుచుండ జగమగండ! 160

ఆ. మగలవెంట నేగిమగువలూడిగములఁ, జలిపిమిగులసంతసంబుఁగూర్చి
గరితతనము నెల్లఁగాన్పించి నెగడుట, పేదతనమునందుఁ గాదె సకుఁడ! 161

సీ. పరఁటిపుట్టుగునిరాబారిక్రొల్గంటిక్రొ త్తడితనంబడరె నెద్దడినకాదె
బొంకెఱుంగని తేనిముద్దుటిల్లాలిక్రొ త్తడితనంబడరె నెద్దడినకాదె
వరుసతేరుల తేనిపట్టివాల్గంటిక్రొ త్తడితనంబడరె నెద్దడినకాదె
నలుఁడనురారాచతలకట్టువెలఁదిక్రొ త్తడితనంబడరె నెద్దడినకాదె
పాండుఁడనెడు తేనిపట్లనెలంతక్రొ, త్తడితనంబు పేదతసమునంద
కాదయుడరెనట్లు కావునలేవడిఁ, జెలిమిచెడునటంచుఁ దలఁపవలదు. 162

క. బలువిడి నెద్దడియనులె, కల్లికాఁడొకతఱిని జెలిమికలిమిని దాడోం
గిలి నేనిమరుఁడుమనసు, న్గెలుపొసఁగంగలఁడువాని గీటడఁచి వెసన్. 163

ఆ. చిన్ననాఁటనుండికన్నారనీగొనం, బులనుగాంచివలచిమున్నె నాదు
మదియొసంగియుంటి; మఱియిప్పుడీయొడల్, గూడనొసఁగుదానఁ గొనవెయనుఁగ.

గీ. మరులనువరాలగనిమనమదులయంద, పొదుకొనియుండఁ బేదలమౌదు మెట్లు?
నీవుకాపురమనిమెడి నేల నేలు, నొడయుఁడవుకమ్మరాణి నైయుందు నేను. 164

సీ. నిక్కంబుదప్పని నేల తేఁడవునీపయతనియాలగుచంద్రమతిని నేన
పదితేర్లయెకిపొని మొదటికంగువవీవచాలు పేరింటిప్రోయాల నేన
మిన్నెఱుతలఁ దాల్చుమేటి దేవరవీవగట్టులదొరముద్దుపట్టి నేన
విరవింటిదొరఁగన్నవేల్పుసామివినీవ పాలేటి గారాబుబట్టి నేన

చిలుకతత్తడినెక్కెడుఁ జియ్యవిల్లవ, యతనికింగడుఁ గూర్చెడు రతిని నేన
యనితలంచుచు నెమ్మదిఁ దనివిపొంది, కాపురము చేసికొందమక్క యలుదీఱ. 166

చ. తనచెలిమాట తండ్రి జవదాటక యుండుట; మాఱుతల్లిన
న్ననయముఁ జంద్రవర్మ యను నాతనికీయఁ దలంచుచుంటయున్;
గనిన నెలంత వోవుటయుఁ; గాంచియు దందిగు లోర్చికొంటిని
న్ననుగొని; దయ్యమన్నిటికిఁ గన్పఱిచెన్నినునంచుఁ బొంగితిన్. 167

గీ. అట్టియఱలేని నావలనడవిపాలు, సేయకేలుము; తమినీదు చెట్టవట్టి
నేనుపడరానియిడుమలేనీవుఁ గాను, బొందుదాననుసంతోసముగనుసకుఁడ!” 168

ఆ. అనుడు విజయసారుఁ డాయింతికిట్లనుఁ, “జిచ్చులేక మండుమచ్చరీఁడు
నీదుతండ్రి విని నీనెనరేదియప్పుడ; వెడలనడఁచు మన్న వీటినుండి. 169

గీ. పాలఁతిరో! నిన్ను నొకరాచబొబ్బమెకపు, గున్నగీయంగఁ దలఁచుచున్న తండ్రి
చెవులకొకకూటిపేదనుజెట్టపట్టి, నట్టిమాటలు సూదులై యడరవున్నె. 170

గీ. అగ్గికినిగాలిబాసటయైనయట్లు, తండ్రికినుకనువే మాఱుతల్లి రేఁప
నోడలు తెలియక యతఁడెట్టిచెడుగొనర్చ, దగవ పేయుఁడు? తెల్పుమా తెఱవ మిన్న.

గీ. చెలియ! యెత్తువారి చేతిబిడ్డండనీ, కన్న తండ్రి; యతనికతలనీవు
నాడువింతలటవె; నాతిరో! యిదివిన్న, మండిపడుచు మనలఁ జెండకున్నె. 172

గీ. కుడిచికూర్చుండఁ జాలక గొడవయొకటి, మీఁదనిడుకొనుటింతయు మేలుగాదు
కాననీజతనములింక కట్టిపెట్టి, మంచితెరువునుబట్టుమామగువ!” యనుడు. 173

సీ. కలికికొప్పుననొప్పుకన్నె గేదఁగులతో విరజాజిపూఁ దావి వియ్యమంద
నెమ్మోము పైనిడ్డ నెలవంక బొట్టుతో జింకపొక్కిలిచాలఁ జెలిమిసలుపఁ
బరువంపుజలువకప్పురముతోఁ దములంపు వలపులు గోడిగంబుల నొనర్చ
నలుతనుదాల్చినయాణిముత్తెములతో ఘనికంపుసరాలు మాఱుమలయఁ
బలుమెఱుంగులుచిఱునవ్వుగలపిపాలయ, ముక్కుముంగరకెమ్మోవి ముద్దులాడ
విజయసారునకిట్లను వెలఁదిమిన్న, పలుకుపలుకునఁ దేనియలొలుకుచుండ. 174

చ. "అలుకను నాదుతండ్రి నిను నక్కటికంబుతోరంగి పొమ్మనన్
చెలువుఁడ! వెంటవచ్చెదను; జెందెద నేనును బాలికత్తైనె
యలజడులైననున్ సుగములైనను హాళిని నిన్నుఁగూడి; నీ
కెలమిని గూర్చుచుండెదను నిక్కటులొక్కట చుట్టుముట్టినన్. 175

చ. ఒడలను వంచి పాటుపడి యోరిమి మైఁబగలెల్ల; మాపులన్
బడలికతీఱ మున్కులిడి పమ్మిన పేడుకనున్న మట్టుకే
కుడుచుచు; నెట్టిచిక్కులకుఁ గొంకక సైచుచు; నాకుటిండ్లసొం
పడరఁగ నుందమాల్మగలహాళి యిదేయని మెచ్చనందఱున్. 176

ఉ. కూరిమినీ వెలందియడుగుల్ దమి నెత్తుచు; నీదు నెమ్మనం
జేరినవంతలందొలఁచి; సేగలు నాబలుముండ్లనన్నిటిన్
నేరుపుమీఱఁ జెండఁగనె నిక్కపుఁగాపురపున్నగంబుల
య్యారె! యివేయటంచు మది నారడమందఁగవచ్చునత్తఱిన్. 177

చ. మనకిలు వేలుపౌ చిలుక మావువజీరుని మెట్టదమ్మలే
యనయము నమ్మి కొప్పరము హాళి నొనర్చుచుఁ; గల్మి పెంపుసం
గనులను గానకుండఁ పలుగాకుల సుద్దుల నెంచినవ్వుచున్;
దనివినిబొందిప్రొద్దులను దాలిమిఁబుత్తమనుంగు నెచ్చెలీ! 178

ఆ. ఇడుమలనినగరువపడుచు నేలనుగల్గు, చెడుగు వేడుకలనువిడిచికలిమి
చెలువవలనఁగలుగు సిలుగులఁదలపోసి, కొనుచుఁబ్రొద్దుపుచ్చుకొందమఁనుగ! 179

క. మరుల నెడుదివియఁ జెలిమిచ, మురువను నెక్కొనగఁ జేసి మొగ్గలమగు పె
న్నెరగులను నిరులనన్నిటిఁ, దొరఁగింపఁగవచ్చు" ననుడు దొరబిడ్డఁడనున్. 180

ఆ. "లేమ! లేమి నేమి లేమిని హెచ్చుఁజీ, రాకు; దానివలనవీఁక చెడును
వీఁక చెడినయంత ఫేదురుముదిరిని, స్నేమనంబునొక్కయెఱుఁగరాదు. 181

గీ. అట్టియెడనీవు సైరణయడఁచిపుచ్చి, యిపుడు చేసినకర్జంబునపుడు తలఁచి
వనటనొందఁగవలసివచ్చును నెలంత, కాన నాపల్కు విని తెంపుమాను" మనుడు,

సీ. సుద్దంపునునుఁ జెక్కుటద్దంపుదోయి పైఁ జిఱునవ్వువెన్నెలల్ జిగులునింప
వలఱేనితూపుల గెలుచువాల్జూపులకొనలు క్రొమ్మించులఁ గ్రమ్మరింపఁ
బసమించునెమ్మేనివలపులెల్లెడఁ గ్రమ్మ కోనను గందంపుఁ గోనసలుప
విరజాజినెత్తావి వెదచల్లు నెఱికురుల్ తేఁటిజోటులపాటపాడ
ముంగరమెఱుంగుఁ జగురుకెమ్మోవిరంగుఁ, గలసియొండొంటితోడను జెలిమి సేయ
నక్కళావతిదళవాయియనుఁగునిసుఁగుఁ; గాంచియిట్లను నెయ్యంబు గడలుకొనఁగ.

సీ. "చిన్నారియడుగులఁ జిఱుగజ్జియలు మ్రోయ నేనుంగునడకల నేగుదెంచి
కమ్మనిమైతావి కడలకుమలయంగ నల్లనల్లనఁ బైఁటనలవరించి
కరువలిఁ గదలుచక్కనిమల్లెపూఁదీవ చెలువునఁ బజ్జలఁ జేరినిలిచి
కన్నుంగవఁ జెల్మికత్తెయాచిఱునవ్వు పొలయంగఁ దీయనుపలుకుపలికి
నీకుగలిగినయట్టి చిరాకుసడఁచి, యలుకవోఁగార్చి యోరిమి గలుగఁజేసి
సుగములాడఁగూర్పఁ దగినట్టిమగువయొత్తు, బాసటగనుండవలదె యప్పట్టునందు.

క. ఎద్దడిఁ గలిగెడుచనటల, గ్రద్దనఁ గడవంగఁ బెట్టఁగా నేర్పు మెయిన్
సుద్దులను దెల్పి నీమది, దిద్దందగువిందు లేక తెఱఁగెట్టుపడున్. 185

గీ. కూటికిని బేదవై ననుఁ గొలమునంచు, నీవుసుంతైనఁ బేదవు కావు; కానఁ
గవికరంబున నీపాటిచను వొసంగి, పున్నియముకట్టుకొనఁ గదే వన్నెకాఁడ!" 186

ఆ. అనుడు విజయసారుఁడలఁతినవ్వొక్కింత, కన్నుదమ్ములందుఁ గడలుకొనఁగ
నిట్టులనియె రాచబొట్టియఁ బొడగని, తలపులోనివలపు వెలివిరియఁగ. 187

చ. "నెలతరో! నీమదింగలుగు నిక్కువహారయఁ గోరి; యింతగాఁ
బలికితిగాక; నీపయిని బాళిని వీడిమనంగ నేర్తు నే
తలఁపుల రెంటికొక్కటిగఁ దానొనరించెను మన్నెమల్లెపూ
విలుతుఁడు; జంపు సేయకిఁక వేయుడిగంబున కానవెట్టవే" 1[illegible]

వ. అనుడు నయ్యింతియు నింతంతనరాని సంతసంపు వేలుపుజాలువ నోలలాడి యప్ప
డవాలుబుడుత నిరుచెవియెుడుఁగ గుండ విరివిలు దొరయెుజ్జగా వలపుటింగల మెల
గాఁ బెండ్లియాడె.

ఉ. కోరికలీసడించి పెను కోనలబత్తినిజల్పు మేల్నిరా
చారులయుల్లమందెపుడు పాయకనిల్చెడి మేటి వేలుపా!
తోరపుఁగిన్కమీఱఁగనుదుంతహుమాదొరఁ ద్రుంచి; బాసవాల్
కూరిమిఖుట్టిసున్నగముఁగూర్చిన వేలుపువాఁక తాలుపా. 190

క, సగమన్నన్ సిగమిన్నన్, సెగకన్నంగలిగినట్టి జేజేరాయా!
తిగకొటికలరాకాసుల, పొగరడఁచినదిట్ట! వేలుపులతలకట్టా! 101

క. నెలపొద్దును నేలయునిం, గలమును గేస్తుండు సిరుగాడుపుమినుగా
పులుగాఁగలయొడయఁడ! మరుఁ, బొలియించినపోఁడ! కడిఁదిబూచుల ఱేఁడా!

గద్యము. ఇది శ్రీమదాపస్తంబసూత్ర కౌశికసగోత్ర పవిత్ర జయంతికులకల
శార్ణవరాకాకైరవ మిత్ర భావనారాయణ పౌత్ర రామనార్య పుత్ర
వేంకమాంబాగర్భశుక్తిముక్తాఫల శ్రీమదాకుండి వ్యాసమూర్తి
దేశిక పదసేవాపరాయణ భావనారాయణ ప్రణీతం
బయిన కళావతీ పరిణయంబను శుద్ధాంధ్రప్రబం
ధంబునందుఁ ప్రథమాశ్వాసము.
శ్రీభీమలింగార్పణమస్తు.

శ్రీరస్తు.

శ్రీసోమలింగాయనమః.

కళావతీపరిణయము.

శుద్ధాంధ్రము.

ద్వితీయాశ్వాసము.

క. సిరులొసఁగెడువలిగుబ్బలి, దొరబొట్టియుఁగూడి వేల్పుదొరయుంగటిదే
వరయుంగొలువఁగ నలరెడు, సరిమీఱిన ఱేఁడ! వంతసంద్రపుటోడా! 1

వ. అటమీఁది కత తెలంగాలకింపుఁడు. 2

ఆ. అట్లు పెండ్లిసూడి యలరుసుదావియుఁ, బలెనుగలసి మెలసి పలుసుకములఁ
గాంచుచాలుమగలుకాపురంబొనరించు, చుండిరెదల వేడ్క నిండుకొనఁగ. 3

సీ. ఒకనాఁడు తేనియలొలుకఁదీయనిముద్దు పలుకులనలరించుఁ జెలిమి కాని
నొకనాఁడు మిగుల వేడుక మీఱ వీణియ మీటి మెప్పించునునీటు కాని
నొకనాఁడు బలుచవులూరఁగూరిచికబ్బమున బళే! యనిపించునను పుకాని
నొకనాఁడు చిత్తరువుసుఱువోసినయట్లు వ్రాసిసహోళిఁదనర్చువలపుకాని
నొక్కనాఁడర్మిలియెడంద నెక్కొనంగ, విరివిలువజీరుపొత్తంబు విప్పిచదివి
వింతపడునట్లొనర్చును వేడ్కకాని, రాచచానలమొగపుగారాబుపట్టి. 4

గీ. అంతఁ గొన్నాళ్ళకా జేనిముసుఁగుమగువ, వారియొనలేనికూరిమివలనఁ గొంత
డెందమునసందియంబును బొంది; దాని, కలతెలుగారయఁగ దాడికాంద్రసనిచె. 5

ఆ. అనుపమానువోయి యయ్యాలుమగలకుఁ, గలిగెనట్టికన్నెకలువుమరుల
పొలఁకువలును; వారిపోకలు లెస్సగా, నెఱిఁగిపచ్చిరాణికీటులనిరి. 6

గీ. "తల్లిరో! నీవుతలఁచినతలఁపునసును, వేయువిత మేలుకలుగును? విజయసారు
సకళావతికేల్వట్టనిక్కువముగఁ, గాంచివచ్చితిమమ్మమాకన్నులార. 7

సీ. విరజాజిక్రొజ్జంగివిరులదండలతోడఁ దడఁబాటుగల్గునెన్నడలతోడ
వీడితావులసీనువింతవేనలితోడఁ గడుబడలినయట్టియొడలితోడ
సొగసియుసొగయనిసోలవుచూపులతోడఁ నీటులుగులుకుజాఱైఁటతోడ
జిగిమించుకెమ్మోవిచిగురుకెంపులతోడ నిడుదకన్నులఁదేఱునిదురతోడ
మొన్ననద్దమరేయిఁబూఁబోదనువిడిచి, వచ్చుచున్నట్టితమకళావతినిమేము
కాంచివచ్చితిమమ్మమోకలికిమిన్న, నమ్మునిక్కమ్మునీపాదజమ్ములాన. 8

గీ. అప్పావనువారుచెల్మిమైనలరుచుండె, మాటలాడుతఱినినీమాఱునిసుఁగు
విజయసారునిఁబొడఁగనివింగడముగఁ, బలికినతెఱంగువినవమ్మపడఁతిమిన్న? 9

సీ. "వెలిఁబాలుకడుపునవిసముగల్గుపసంటి బలుపిల్లుగప్పినపాడునూయి
మేకవన్నియఁబూనిమెలఁగుచార్లమెకంబు తలగడమఱువునదాఁగుత్రాఁచు
చెప్పులలోపలఁజేరినపాటియ చిన్నిపూఁదేనెపూసినకటారి
మగవవేపునుదాల్చిమసలెడుతాకాసి కప్పయెలుంగునఁగ్రాలుచిలువ
నీటఁజాడఁదీయునేర్పరి! పుట్టని, బొట్టియలకుఁబెల్లువెట్టుజంత
మాఱుతల్లి; యామెమనకందువెఱఁగిన; మిగులసేగవోడముసొగసుకాఁడ! 10

ఆ. కానమరులువెలికిఁ గాన్పింపకుండఁగ, మెలఁగుచుందమెలమిమిత్రదాసు
మనసునడుమకమ్మలనుజేరవైచును, జెలిమియిరువురందుఁగలిగియుంట. 11

సీ. ఎప్పుడైననతఁడుగాన్పింపకుండినవారి నీరిచేజాబులంపెదవుసుమ్మ
చనువుగానెవ్వరైననుమాటలాడిన మదిలోనిగుట్టుతెల్పెదవుసుమ్మ
కనువేదురెత్తినేననినాదుసేర శే చెలిమిన్నవైనఁబిల్చెదవుసుమ్మ
దారితప్పిమఱొక్కదానినినేనున్న గీమెన్నఁడైనఁద్రొక్కెదవుసుమ్మ
తుంటవిల్తునికాఁకలమాలితూలి, కరముబడలికనొక్కింతకన్నుమోడ్చ
నవసనన్నెంచికలవరించెదవుసుమ్మ, పదుగురుండఁగఁదమినిజాచెడవుసుమ్మ. 12

క. మన పెండ్లికి తనయెడఁ, దన నాయుల్లంబునంతఁ దక్కుమఱొక చో
టును సుబ్బకుండునట్టుల, పొనరింపవె పుడమి మెలఁగు పూవిలుకాఁడా! 13

క. తఱియరసి నా తండ్రికి, నెఱిఁగించెద నంతదనుక నెవ్విధమున నో
మఱువక వసనైచి ప్రొద్దులఁ, గొఱయొదవక యుండఁగడపికొను మానసుఁడా!" 14

క. అని పలికి విజయసారుని, వెను వెంటం దోడికొనుచు వెడలె నెచోటికో
కనుఁగొంటి మొక్క పాదమరు, గననించుక నిల్చి వారి కూరిమి పెంపున్." 15

గీ. అనుడు దేవేరి మదినికట్టలుక గలిగె, యుండియును దాని బయలికినుబుక నీక
తలఁపునననిల్పికొని పసదనములొసఁగి, దాడి కొండ్రకు సెలవిచ్చి తలఁచె నిట్లు.

ఉ. "అద్దిర! దీనిగుండెదిట వంతటి తండ్రిని మక్కువేసి; నే
నొద్దనుగా పుగానిడిన యుగ్మలులం గికురించి యక్కటా!
ముద్దుల మూటగట్టు తన పొంకపు జవ్వన మొక్క పేదకున్
ముద్దియ దారవోసెనటె ముందును వెన్కయుఁ గానకింతయున్.

సీ. అల్లిబిల్లిగ నిర్వురాటలాడెడు నాఁడె తప్పని నే నొక్క చెప్పనైతిఁ
జనువులు నేర్పించుననఁ దనని దెక్కడుఁ గెడుగని యునితో నుడుపనైతిఁ
బూఁదోఁటకిరువుఱఁ బోయెడు తఱినైన మించుబోణిని మందలించనైతి
దొర లేని చెల్మిపిసుల వెంటవంటగా, వెదలమాన్పింపఁగఁ గడఁగనైతి
నకట! నా మాటకీఁగ కాలంతయైన, నెదురుపల్కనిముగుద తానింతలోనె
యింత తెగువయొనర్చునం చెఱుఁగనైతి, దలఁప నేనొండు; తల చెనుదయ్య మొండు.

చ. అలుకొకయింత లేక నను నక్కట! వాకొనరాని కాఱులం
బలుక తెగించె నట్టె; తన పాట్లు దలంపక పేద నొక్కనిన్
జెలిమిని గోలుపట్టెనటె చెప్పక యెవ్వరితోడ; నింక నేఁ
గలఁతలు పెట్టుచున్నఁ జెడుఁ గర్జములన్నియు నొక్కపెట్టునన్. 19

ఆ. ముందు మిత్రదాసు రమ్మని పిమ్మట, మన్ననునితో మాటలాడి
విజయసారు నిదె విడిపింపవలె" నంచుఁ, దనదు డెందమునను దలఁచె పడఁతి. 20

ఆ. రాచవెజ్జునొకని రహిమీఱఁ బిలిపించి, యొకకడాని గడ్డసుని చిమించి
పసిఁడితొడవులెన్నొ పసదనంబుగ నిచ్చి, యిట్టులనియెఁ గూర్మి యుట్టిపడఁగ. 21

క. "చెడుగు మెగంబులు పెనురా, యిడి సేయుచు నిదురపట్టనీయవు రేలన్;
మడియింపఁగ వానికి విస, మిడవలయుం గానఁ దెచ్చియీఁ గదె సరగన్." 22

చ. అనవుడు దాని పాడుగొన మంతయు నాతఁ డెఱింగి యుంటచేఁ
దిని నను గొంత సేపుసుఱు తీఱినయట్టుల గానిపించు మం
దును వనసంచి విప్పి యిడఁ దొయ్యలి గైకొని కట్టెఁ బైఁట చెం
గునఁ దఱి వేచియెట్లయినఁ గుంటెనకాని నిజంపుకోరికన్. 23

గీ. అంత వేఁకియుఁ దలమేరునల మిగొనుట, మిత్రదాసాక్కనాఁ డదమిక్కటంపు
టలజడిని బొందుచుండెనయ్యది నెఱింగి, వచ్చెనచ్చటికా రాచమచ్చెకంటి. 24

ఆ. అరుగుదెంచి తేనియలు చిల్కుపల్కులఁ, బలికి వెలికిఁ; దనదు పైఁట చెఱఁగు
నందుఁ గ్రాలుచున్న మందుముల్లియవిప్పి, వానిచేతఁ బెట్టిపలికె నిట్లు. 25

సీ. "తలయేరు పేరి బెబ్బులికింగల పుగుండు వేఁకి పాలింటి బల్లొఁక చుక్క
బాలింత తెగులను గాలికిఁ గత్రాఁచు చలువనొప్పులయే పుచంపునిప్పు
జన్నిగా హత్తినిజకాఁడు సింగంబు వింతజవ్వనమిచ్చు వేల్పుబువ్వ
బడలికఁ దొలఁగించు పన్నిటి పెనుబావి పలుజబ్బులను జెండు బ్రతుకుమందు
దీని మూన్నాళ్లు గైకొన్న మానునెట్టి, తెవుళులైన నుగొమ్మ" ఆ తెఱవ యొసఁగెఁ
గడిఁది కూరిమి బయలికి గానిపింప, నోర! చెలియంత జంతరయో యరసి చూడ. 26

ఆ. మిత్రదాసుఁడంత భ్రమింగక దానిని, బదిలపఱిచె నొక్కబదరికమున
గొప్ప తెవులు గలిగినప్పుడు గొనవచ్చు, ననితలంచి తెలియకామె గుట్టు. 27

ఆ. అపుడు లోఁడుసు వాసెననియెంచి దొరసాని, పుడమిఱేని కడకుఁ బోయి యతని
గాంచి నెఱిఁగి మాటలాడుచుఁ బల్కె వెం, బడిన గూఢుఁ గతను నుడివె నిట్లు. 28

గీ. "కంటి గోకానకోఁతమక న్న విసుఁగుఁ, బెండ్లియాడెను డనిఱు పేదవిజయు
సాహసుఁడు దొంగం బుబత్తిమైఁ జలువవచ్చి, గీయునకు సామియైనట్టులేమి చెప్ప. 29

క. నీకూడుగుడుచుచుండియు, నీకన్నియమదిన చెఱిచె నీదువిలాఁతిన్
గైకొనఁదలంపఁబోలును, గాకుండిననిట్లు సేయఁగడఁగునె ఱేడా! 30

సీ. దొరబిడ్డయడుగుఁదామరలకే గాని తా మ్రొక్కఁడు బలువేలుపునకునైన
దళవాయినిసుఁగునందమె కాని యిసుమంత కనవొల్లఁడించువిల్కానినైనఁ
బడవాల్కఁడు కుకుఱ్ఱనుడువుల నేకాని వినని చ్చగింపదు వేణనైనఁ
జేరువదొరబాట్టెచేఁతల నేకాని తలఁపదు చెలులాడుపలుకులైన
నేమిమందులువ్రాసెనో; యేమిమంత్ర, రించెనో; గాని తెలియదు రేవగళ్ళు
లతనితోడిదజగమనియొలరుచుండు, మనకళావతియేమందుమన్న ఱేఁడ! 31

ఆ. వలచువారు లేరొ! వలపించువారలు, లేరొ? పుడమినడరు లేమలందుఁ
గంటిమట వెయిట్టికతలుమున్నెపుడైనఁ, బ్రొద్దువంగడంపుబొబ్బమెకమ! 32

క. ఇలువడిచెడకుండఁగఁ, జుట్టలుగొట్టక యుండఁ జప్పటలు; తగువారల్
పలుమాఱునవ్వకుండఁగఁ, నిలుపఁగదే పేరు పెంపు నేలయొడయఁడా!" 33

గీ. అనిపలుక నేయివోసినయగ్గిపగిదిఁ, గాలఁదాఁచినకత్రాఁచుకరణి ఱేఁడు
మండిపడిదండిబంటులపిండుఁబిలిచి, పలికె నిట్లని కనులనింగలముగురియ. 34

ఆ. "బంటులార! నాదుపట్టికిఁ జెడుకఱ, దలనుగఱపిమఱులుకొలిపిదానిఁ
బెండ్లియాడినట్టివిజయసారునికిసం, కెలలువైచి తెండుకొలువునకును." 35

క. అనవుడు "వల్లే" యనుచుం, జనివారలు వెదకి విజయసారునికింగిం
కనుసంకలియలుదవిలిచి, కొనివచ్చిరి ఱేనిమ్రోలకుంజలము మెయిన్. 36

గీ. ఇట్టుగొని తేర మదినల్కపట్టలేక, కన్నుగవనిప్పులురుల మొగమ్ము జేవు
రింప సెకకంటిపోలికఁ బెంపుమిగుల, నొడయఁడిట్లను దళవాయిబుడుతఁ గాంచి. 37

ఉ. "కట్టిఁడి! కండక్రొవ్వునను గన్నులుగానక నాదు నెయ్యపుం
బట్టినిగల్లయిచ్చకపుఁ బల్కులఁ డక్కొనరించిదానికే
ల్వట్టితె? నీదు డెందమునఁ బాడిదలంపక డొంగమాడ్కి ; నీ
దిట్టతనంబునీకెవరుదిద్దిరిరా? పలుగాకికుఱ్ఱఁడా! 38

చ. తొలుత నజీమ పుట్టునొకొ దోమ యెపుట్టునొ యంచు వేయిక
న్నులఁ గని పెంచినందుల కనుంగుఁ గొమార్తె నెడఁ బొంగలించినా
యెలమి నినోరికొఁ గరము నిచ్చిన బల్కొలకక్కటక్కటా!
పలుగుఁ ధనంబునం గయినె పండ్లను జీలిచి వైచినావురా? 39

ఆ. పెంచి పెద్దఁ జేసి విద్దెలు నేర్పించి, సందులపను నాదుకందువనపఁ
జెడుగొనంబు లజ్బఁ జేసితి; కుడిచెడు, కూడుకూలఁ ద్రోసికొంటి; తులువ! 40

ఆ. తల్లిదండ్రి లేని పిల్లండనుచు జాలి, పడియెడంద నాదు కొడుకు పోల్కి
నరయుచుంటిఁ గొంచెమైన నా విసువాస, మించ వైతి; దోస మెంచ వైతి. 41

క. మనుమీయ యపోరితమునఁ, బొనరించిన మేలు దలఁచి పాలియింప నెడం
దనుగోర్కి పొడమపన్నది, చెనఁటీ! యటుగాక యున్నఁ జీల్పనె నిన్నన్. 42

గీ. నేను నాటిన చెట్టును నెనరు మగికి, మిక్కుటపు మెత్తఁ దనమును నెక్కొనంగఁ
జేసినకతంబున నను నిన్నుఁ దెండుటపను, బొడమపన్నది తెగువ; కావునను వినుము.

గీ. నేఁటి సుత నీవు నిము సమీ నేల నిలువఁ, గూడ దట్టుల నిల్చినఁ గూల్చివైతు"
ననుచుఁ దలవాంచి దళవాయి యనుఁగు బిడ్డఁ, జేమితోఁ జకటాపడియెను గలంత. 44

క. పడఁతుక మోర్తపుడా చెలి, కడకుం జనియా మెతండ్రిగాటవుటలు కన్
బడవాల్ బుడుతపుఁ జలిపిన, జెడిదపుటానతిని దెలుప బెగ్గిలి వగతోన్. 45

సీ. తెలిబాజులీను ముత్తియపు మేల్జగిలె పైఁ జిఱుబొమ్మలపు బెండ్లి సేయ విడిచి
చిలుక బోదలకు మచ్చిక మీఱఁ దినిపించుచున్న తీయని పండ్ల నుజ్జగించి
తలిరు జొంపంపు టందపుఁ గురాళ్ళములఁ బూ విలువ జీరుని వ్రూజ సలుపుటుడిగి
పక్కరాతాల యుప్పరిగ బంగరు తూఁగుటుయ్యెల చెలులతో నూఁగమాని
కన్నుఁగవ వేఁడినీళ్లు లుఁగ పలుకొనఁగఁ, జిన్ని పేనలిపీపున జీరులాడ
వినువిఱిగి మీఁద బడ్డట్టు విన్నఁబాటు, దనర వచ్చె కళావతి తండ్రికడకు. 46

వ. ఇట్లు వచ్చి యమ్మచ్చెకంటి కన్నీరు మున్నీరుగాఁ బొఱఁ దండ్రియడుగు దమ్ముల
వ్రాలి యిట్లనియె. 47

ఆ. "కన్నబిడ్డమీఁదఁ గనికరంబునుబూన, కింత తెగువ సేయ నేలనయ్య;
యకట! లోనిదాయయుఁ గిన్కఁ జడచియా, నెలవునందునోర్మి నిలుపుమయ్య. 48

క. ఒరులు చెవిసూఁటి పోసిన, పరుసంబులు గనిమ్మి కన్నపట్టికి సెరగుల్
పొరయించి వెతలఁ బెట్టుట, పరువెతిఁగినదొరకు నీకుఁ బాడియె తండ్రీ; 49

క. చిననాఁటనుండియాతని, గుణములు గనుఁగొనుటచేసు గడియని చక్కం
దనములఁ గంగనియనియెడఁ, దను మేల్పడియుండియుండి తండ్రీ! తుదన్షన్. 50

క. తలిరుఁ జిరాదొర దాటికిఁ, బలువితములనోడి కేలుపట్టితిఁ బెఱవా
రలెఱుంగరు సూయీతని, వలననుపోసంబులేము పరికింపంగన్. 51

ఆ. కానననన్నుఁ జూచియైననుగోరంపుఁ, గలననికనితండ్రి బలిమినీవు
నుసుఱులోసఁగినట్టి విసువాసమైనను, దలఁచి కనికరింపఁ దగునుదండ్రి!" 52

చ. అనవుడు కోఁడమిక్కుటపు టల్కనుగన్నుల నెఱ్ఱఁ జేసి "నే
నినుబలురాకొమారున సెమ్మని బెండ్లియొనర్చి; యల్లవా
నినిమనయింట నేయునిచి నేలనుసీకొసఁగంగ నెంచితిన్
జెసఁటిని జెట్టవట్టితివె? సిగ్గదఁ బూనక నీవు కన్నగో! 53

ఆ. నిండు సిరుల నలరు నెఱరాచ సింగముల్, పుడమి లెక్కలేక పొదలుచుండఁ
గుడువఁ గూడు; కట్టుగుడ్డయు లేని చె, న్నంటి నీ సదొర కెనా? మగండు" 54

వ. ఆనినఁ గళావతి తండ్రి కిట్లనియె. 55

చ. "కడిఁడి సిరిం జెలంగునొక కక్కసపుం బలురాచబాలకిం
బుడుతనొసంగి యుమ్మలికముం బిదపంబడుకంటెఁ జేదకిం
పడరుగొనంబులందనరు నట్టియుటంకికిఁ బెండ్లిచేసినన్
బుడమిదొరా! యసంబు నినుఁ బొందదొ! పెద్దలు మెచ్చరో? మదిన్. 56

క. ఎనలేని కలిమి నలరెడు, నినుఁ బోలిన బల్లిదునకు నెఱిఁ నల్లుండై
తనరెడు నితనికి నెద్దడి, తన మెక్కడనుండు నయ్య? తండ్రీ! చెపుమా." 57

వ. అనిన రాజవాహనుండిట్లనియె.

ఆ. "నీకుసవతితల్లి నినుఁజంద్రవర్మకుఁ, బెండ్లిసేయుమనుచుఁ బెక్కువగలఁ
దెలిపెనెలమినామెపలుకులకేనియ్య, కొంటినిన్న ; వాలుగంటిమిన్న ! 59

క. మేమిరువురమిట్టులనీ, సేమంబునుగోరుచుండ; సిగ్గఱివైనీ
పేర్మిముడిఁబలువకునొసఁగితి, మామదులనుగొందలంబుమల్లడిగొనఁగన్. 60

ఉ. పిల్లవునీవెనాయనుఁగు బిడ్డఁడవైనను నీవెయంచు నా
యుల్లమునందునమ్మికొని యుంటినిగూఁతుర ! యిన్నినాళ్ళయో?
తల్లినిడగ్గఱన్నర్చితివి ; తండ్రికనుంగవమూసినావు ; న
న్నెల్లలునవ్వఁజేసితి" వనిట్లనునయ్యకుబిడ్డయర్మిలిన్. 61

ఉ. "విన్నపమాలకింపఁగదె పింద్రుడునువాంద్రుడునుబోలెవెల్గివై
యన్నులమిన్నమాటచెవి యందొగిఁజొన్పి ; కడిందిబల్లిదున్ ;
గన్నులవిల్తుఁబోనిచెలికానిని గాదనిత్రోసియక్కటా !
కన్ననిసుంగుడెందమును గాఁటియవెట్టుటనీకుఁబాడియే. 62

గీ. అయ్యయో ! యట్టిజగజెట్టినవలఁదఱిమి, చెన్నఁటికిఁగన్నియనుబెండ్లిచేసివాని
వలనసుగములఁగూరుపఁదలఁచుటరయఁ, గుప్పకాలిచిపేలాలుకుడిచినట్లు. 63

గీ. కానఁగినుకనుడిగఁద్రావికనికరంబు, నీదుడెందపుఁదమ్మినిబాదుకొలిపి
విజయసారునిమనవీడువీడకుండ, మరలను త్తరువొనరింపుమాబిరాన. 64

ఆ. అట్లునీవుసలుపవైతేనిననుఁగూడ, నతనివెంటననుపుమయ్యయిపుడె
యెల్లవారికన్ననెక్కుడుచుట్టంబు, మగువలకునుదలఁపమగఁడెగాదె. 65

సీ. చక్కరబొమలకుఁజొక్కంపుఁబెనులిబ్బి మదినెంచిచూచినమగఁడెగాదె
పువ్వారుబోండ్లకుముంగొంగుబంగారు మదినెంచిచూచినమగఁడెకాదె
కొమ్మకూటువలకుగుజ్జుమామిడిపండు మదినెంచిచూచినమగఁడెకాదె
పాలఁతుకలకుఁగోరికలనిచ్చుబలువేల్పు మదినెంచిచూచినమగఁడెకాదె
నెలఁతుకలకునుదొంటిపున్నియపుఁబంట, మదినిదలపోసిచూచినమగఁడెకాదె
పడఁతుకలకునువెలలేనిపసిఁడితొడవు, మదినిదలపోసిచూచినమగఁడెకాదె. 66

క. తలిదండ్రులపైఁ జూపఁగ, వలసిన గారాముకంటె వగ కొనిపయిన్
బలుకూర్మి చూపవలయును, మెలఁత; సగం బతఁడు తనదు మే నేగానన్. 67

గీ. చెలువుఁ డిసుమంత చూడని చిన్నె లెల్ల, నింతులకుఁ బట్టపగలింటి యెండలోన
నిడిన దివ్వియ కాద చేయెంచి చూడ, మగనితో నున్న యది చావె మగువ బ్రతుకు. 68

క. నెలలేని రేయి; నెత్తా, వులడఁగిన పువ్వు; మేరువుఁ బాసిన పే
రె; లమిని గూరిచి మనిచెడు, చెలికాఁడును లేని ముద్దుచెలి వితగాదే. 69

క. మగఁడున్న సిరులుమ, మగువలకున్నట్టి మావె మగఁడొక్కండే
మగువకును లేఁడొ యా మెకుఁ, డగు సిరులెన్నెన్ని యున్నఁ దలఁపవిరసుమా. 70

ఆ. కన్నవారి మీఁదఁ గలతీపి కన్నను; గన్నబిడ్డమీఁదఁ గలుగుతీపి
కన్న; మగని మీఁదఁ గలతీపి హెచ్చుసూ, క్రాలుఁగంటులకును నేలతేఁడ! 71

సీ. కడుపారఁ గన్న చక్కని ముద్దుపిల్లలపైనున్న కూర్మియే పాఱఁదోలి
కందోయికిని జెప్ప చందానఁ గాపాడు తల్లిపైఁ గల నెమ్మి తటివి వైచి
చెమటపట్టిన నెత్తు చిందినట్లు కలంగు తండ్రిపైఁ గల పేర్మి తలఁగఁ బెట్టి
తోడి నీడలఁ బోలు తోడిచేడియలపైఁ దనరు మక్కువ యెల్ల డవ్వు చేసి
కన్నవారెంత కలిమి నిగలిగియున్న, గర్వమైనను ముట్టక కాలుకాన
కెవని కొఱకే గాదమ యంతి నివులఁ దమని, మగనికై కొఁ జెయెులుఁగ వేమన్న తేఁడ!

ఆ. కడిఁది కొఱయా చికలిమి నిదిగ నాడి, కోసకరిగి నెవనికొఱకు మున్ను
పుడమి వెలఁది ముద్దు బొట్టియ యెులుఁగ వే, మగనికొఱకు గాదె మన్న తేఁడ! 73

గీ. వాలుఁగంటికి నెటువంటి వలపుగలదొ, మగనిపై; నట్టి మక్కువ మగువ మీఁద
మగనికిని సైత ముండును మగల తేఁడ! జగమునను మిక్కుటంబగు తగులమిదియె. 74

వ. తండ్రీ! నీవొరులకుం జెప్పవాఁడవు గాని యొరులచేఁ జెప్పించుకొనువాఁడవు గా
వు జగంబున నీ వెఱుంగని పాడిలేదు. కావున నన్నుంగూడ విజయసారునితో వె
డలనడఁచుటొండె నతని మనవీటనిలుపుటొండె నీ రెంట నీకుం బోలిన తెఱంగున
నొనరింపు" మనిపల్క "యయ్యా! కడసారి విన్నపం బొక్కటి విన్నవించెద. నా

యొడఁ గనికరించి సిద్ధమై నాలకింపు" మని యిట్లనియె. 75

ఆ. "ఎవని మీఁదఁ గెక్కు హెచ్చరో యతని పై, యమున నాదు తల్లి యంపనీక
వెఱబుశూర్త్రిక ద్దవచ్చిన వారిపై, నెట్టులుండు నోక్కొ యెంచుకొనుము" 76

క. అని యిటు పేఁడుకొమరితెఁ, గనలుచుఁ గనుఁగవను నిప్పుకలు గురియంగాఁ
గనుఁగొని కరుచు నొడయుఁడు, తనయుల్ల పుఁదమ్మి నిట్లు తలఁపఁదొడంగెన్. 77

ఉ. "అక్కట! తండ్రికోరికల నాఱడి సేయుచుఁ; గోడగాండ్రనున్
మక్కువ మీఱఁగ మ్మలను మాటికి వ్రాయుచుఁ; బాయమింతయున్
జక్కఁగ రాణ సుస్నె నెఱజాణతనంబుల కెల్ల నెల్లలై
మిక్కుటమైన కొండలము మేకొనఁ జేయుదు రాఁడుబొట్టియల్. 78

క. పలు తెఱఁగులఁ బెంచినగా, దిలికూఁతురె పలుకు వినక తిరుగంబడినన్
వలిదండ్రుల డెందంబుల, కలజడి యెంతంత యనుచు నలవియెనుడుపన్. 79

వ. అని నిడలపోసి కానక కన్నకూనగానఁ గూఁతు నేమియుఁ జేయమి గొలుపక విజ
యసారుని సంకెలలు వదలించి గవనియవలికి వెడలనడఁచి యయ్యోధయాండు చి
వాలునవోలగంబు విడిచి యంతిపురికిం జనియె, ఈనితోడన తక్కినవారును దమ
తమయిక్కలకరిగిరి కళాపతియును దలముదప్పినకొండలంబు డెందంబునఁ గ్రం
దుకొన నేమియుఁ దోఁచక తనలోఁ దానిట్లు తలపోయుచుండె. 80

సీ. "పలుమాఱు పూజ్జఁబడి మొఱ్ఱపెట్టిన నాలింపఁడాయె గాయనుఁగు దండ్రి
గాలినిఁ గనుకనికరమీసుమంత మది నెంచదాయె గా మాఱుతల్లి
పట్టిపైనికింత కట్టల్క లేగదని విన్పింపఁగ రిగావింపు లెవరు
ఇదిపాటిగాదంచు హేజీబాకం డైనఁ దెలుఁపఁడాయెను గదా తెగువఁజేసి
యేమిసేయుదు; నిబ్బారి నెట్లు గడతు?, నాదుపలపుల కొకో చి; నాయనుంగు
చెలిమికాఁడేఁ బలితంపుపలపుటగ్గి, బడిసుమారికీ యొసుసురు వెడలసెన్నె. 81

సీ. కేలఁ జిక్కినయట్టి వేలుపుమానికం బింటఁ గల్లిల తెఱఁగంటి చెట్టు
కట్టుకంబముకేరినట్టి జేజేగడ్డి పెంపు పెంచినపున్నియంపుఁ బంట

మెప్పులీవచ్చినమినుసిగ దేవరకంటబడ్డట్టిబంగారుతోడవు
తిననోరికబ్బిన తెఱగంటిబోనంబు పెట్టెలోఁ బెట్టిన పెద్దలిబ్బి
కటకటా! పోయె నాతండ్రికి తననింక, నేమి సేయుదు? నెవరు నన్నేలువారు
చెఱుకువిలుకాఁడు పఱఁగించుక ఱుకు చుఱుకు, ములుకులకు నెట్టులుసుఱులు నిలిపి

క. అనిపగలఁ బొగులుచూఁ దుం,గనుఁగొని యాసవతితల్లి కనికర మెడఁదన్ (క్రొందు
పెనఁగొన్న దానిపగిదిని, జనిచెంతను; బుజ్జగించి చనువున ననియెన్. 83

సీ. "నిండుజాబిలిఁ గేరునీ నెమ్మొగము తీరు మించు గప్పిన తమ్మిమాడ్కిఁ దనర
బంగారు జిగిమీఱు పడఁతి! నీ మెయి సొంపు వాడిన లేఁదీఁగవలెను సుక్కెఁ
జిగురుటాకుల తీవిఁ జన్న పుచ్చెడు మోవి యెల్లుంబువుంబోలె వెల్లఁ బాఱె
మరుతూపుగమి సేలు మగువ! నీకనుమీలు పగలింటికలువల పగిది వలర
గరితరో! మాటిమాటికి మరులుకడలిఁ, బడికడను గాన కేటికి నడలెదమ్మ
నేఁటిరాతిరి నిన్ను నీసేటు కొని, నొక్కతావునఁ జేర్చెద నూఱడిలుము. 84

ఉ. ఇప్పుడు నీదు తండ్రి మది నెంతయుఁ గిన్కను బూనెఁ గాక; యెం
మొప్పులకుప్ప! నీపడెడు నుత్తలమంబడఁగన్న వైచు నే
గుప్పునఁ బిల్చి నీమగనిఁ గూరిమి నెక్కొన నింటఁ జేర్చి; తా
గొప్పఁగఁ జూచు డెందమునఁ గొందలమందఁగఁ బోకు నింతయున్". 85

గీ. అనిపలికి యక్కళావతి నంతిపురికిఁ, గొనిచని యెఁ గల్లకూరిమి కొనలుసాగ
నామె నెనరు గడించి మేనల్లు హాని, నెట్టులైనను గేల్వట్టునట్టు చేయ. 86

వ. అంత. 87

గీ. పట్టపగలింట నెత్తమ్మిపడఁతి మిన్న, నలరువిలుకాని నరముననలరఁ జేసి
నట్టికోలచుట్టుకొననిల్వనలవిగాక, పడియె నక్రొంగెంపుఁ బడమటికడలిఁ బ్రొద్దు. 88

సీ. పడమటికొండపైఁ బడియాడు తెఱఁగంటి చెలువు గట్టిన తోఁపుచేరలనఁగఁ
ద్రాడు తాలుపు పైఁడిమేడపై దాపిన బలు కెంపుగుంపుల బాజులనఁగ
వలఁకుల న్వాలుగంటులు నల్లులాడెడు పాలు పైనబ్బుండిపాడులనంగ

సంజకడనాడు మినుసిగ సామిమేన, నలరుచిలువల తలలపై వెలయు మాని
కముల జిగులనెల్ల జగరంబునందు, సంజకెంజాయ లెంతయు జానుమీఱె. 89

క. కలువచెలి దాయతోఁ దమ, కొలపుం దొరయైన పిచ్చుకంటు జెడలుటన్
మేలఁగఁ గందని గూండ్లకుఁ, బులుఁగులు చనెఁ గందువులను జొదిగెటఁ జేర్వన్. 90

సీ. మగని వెంటను బైఁడిమల చుట్టివచ్చెడు చాయముద్దియ మేనిచాయ యనఁగఁ
బోడమఁ బోయెడు పాలకడలి కుబ్జను గ్రమింగఁ గదలి వచ్చిన తలగామనంగ
నెలరాక కలరి రేనెలఁ తమున్న వరించి నట్టిచక్కని నీలి పుట్టమనఁగ
నెత్తమ్మి విందు మున్నీటను బడఁ బైకిఁ బొంగు వార్వపుటగ్గి పొగలనంగఁ
దెఱవలను బాసి కలఁగెడు తెరువరులను, బాములను బెట్టఁ దమ కోఁడు వచ్చెననుచుఁ
దెలుప వచ్చిన తమ్మిదమ్మినంగఁ, గ్రమ్మెఁ జీఁకటు లెల్ల జగమ్మునందు. 91

గీ. అనయమును దన్ను మక్కువ దనర బిగ్గఁ, గౌఁగటను జేర్చు చెలువుఁ డౌ కలువ సూడు
విడిచిన నెననితమ్మి బల్వేతలనొందె, నైపఁ గూడు నెయ్యెడ బాటుచానలకును. 92

గీ. తమ్మి మఱుఁగున నున్న టితనము మగనిఁ, గానకొక జక్కవ పులుంగు కలఁతమీఱ
నెమకుచుండెను గూడుకొను నీళ్లు విడిచి, యకార! వలపిట్టదని చెల్వనలవియగునె! 93

గీ. అలజగము వింక్రుంకెడు నదనునందుఁ, దనజిగుల నెల్ల గేస్తులకను వుమీఱ
నొసఁగ వారనుతమయిండ్లను నిచిరనఁగ, దివ్వియలు మిక్కుటంబుగ నివ్వటిల్లె. 94

సీ. నెలరేలు చెఱలాడు నింగియుప్పరిగ పైఁ గీలుకొల్పిన మగ ఱాలనంగఁ
బుడమి తామర మీఁదనడయాడు తటియను తెలిపిట్ట యిడ్రగ్గ తెగలనంగ
జగపు జాలు వన్జ్జుజాలారి వైచిన చీఁకటి వల నొప్పు చిల్లులనఁగఁ
మునుమాపు కడనాడు ముక్కంటి జడనుండి చిందెడు మిన్నేటి చినుకులనఁగఁ
బగలను పసిండి కన్నొర పొగరడంచి, యిరుల నెడు నేలనపను నాఁబరుగు సలుపు
పూపనెలకోఁ ఱ నెత్త వేల్పుఁ బోగఁ జల్లు, విరులనంగ నురికెక్కులు విటుఁ దనరె. 95

సీ. మలవింటి దునెదారి తలనొప్ప హాబంలి కీనుదాల్ దొరకూర్మి మేనమామ
కన్నుగ్రమ్ము కలకా మెఱలు వెట్టెడు సామి సెగకంటి యెకిమీని జగిలి లెకాఁచు

కలుములఁ దలకూర్చు క్రొల్గంటి సైదోడు రతనాలగనికి గారాబుపట్టి
మినుతమ్మికొలఁకున మెలఁగెడు రాయంచ బండిరిక్క వెలందివలపుకాఁడు
మందులను బెంపొనర్చెడు మన్నెగాఁడు, కలువజవరాలికిం గూర్చు చెలిమికాఁడు
చలువగుంపులు వెదజల్లుచుండు, తొలికడఁ జెలంగె వెన్నెలపులుఁగులలర. 96

సీ. పాలమున్నీటి పైఁబర్వెలించిన కట్టె సంగాతకాని మైచాయయనఁగ
విరిసిన తెలిదమ్మివిరిచాఁ దనలరారు జమిలిముత్యాలగుమియనంగ
గిబ్బబాబారౌతు గుబ్బలిపై నొప్పు గడితంపుఁ గతిమబ్బుగమియనంగ
గనువిప్పుదొరలజక్కరమిక్కుటంబైన వలపులీనెడు నల్లకలువయనఁగ
సోఁకుమూఁకలనడఁచిన జోదుతోడు; మొలనుదాల్చిననీలిదువ్వలువయనఁగఁ
జందురునియందుఁ దనరారు కందు మెఱసెఁ, జూచువారలచూడ్కికి సొబగు నిగుడ.

చ. దొరయగు ప్రొద్దుగ్రుంకఁగనె తోరపువేడ్క జగంబు నేఁచఁగా
తెరులను బ్రాఁతఁ వేలుపొకఁ దేత్తఱముట్టఁగఁ గల్వరాయఁడన్
సిరిమగఁడాతనిం గడపి చెచ్చెర నెమ్మొయిదారిపిండునై
బోరిపొరిఁ జల్లునక్కటిక పుంజలకంబనఁ బొల్చె వెన్నెలల్. 98

వ. ఇల్లెల్ల యెడలఁ బిండియాఁబోసినట్లు పండువెన్నెలలు గాయుచున్న తఱిమంజుభాషిణి సారసాక్షకు నీరిక లెత్తు తనకోరికలం దీఱుచుకొన నెంచి యయ్యాలుమగల నొయ్యనొయ్యన నొకకందువతావునఁ జేరిచి యారాచేడియ యూఁచని బాడసుండ దిట్టరులగు జెట్టులం జుట్టుపట్టులఁ గావలివెట్టి తనయిచ్చం జనియె నంత. 99

చ. కనుఁగవనీరు కాల్వలయి కాఱఁగఁ; గొప్పరజాతిమూపునం
దనరఁగ; దొట్టుపాటడుగుఁ దమ్ములఁ గూడఁగ; వేడ్క కాని మో
మునఁ దనమోము చేర్చె వెత పొంగెను రాజకొమార్తె; యాతఁడున్
వనటనుమున్గియేమియును బల్కఁగ లేక కలంగెనెంతయున్. 100

ఆ. కొంతదనుక నిట్టుకొందలంబునమున్గి, యొకరికనులనీటి నొకరు తుడిచి
వైచికొనినపిదప వలపున దళవాయి, కొడుకు పలుకు జేనికూఁతుఁ గాంచి. 101

ఉ. "దయ్యము జాలిమాలి నను దవ్వొనరించె నటంచు గుండియల్
వ్రయ్యలువాఱ నీవిటుల వందుర నేటికి నాదు బొందితా
నెయ్యెడనున్న నేమి; యుసుఱిక్కడె యుండు నటంచు నమ్మి యా
నెయ్యము ద్రెంపికొన్నఁ జెను నే; మగువా! మదులొక్కటైనచోన్. 102

మ. అలరుంబోణిరో! యీమడల్ మిగుల దవ్వైనన్మరుల్ దవ్వులే?
కలఁతంబొందిన కూడివచ్చునట వేకర్జంబు సుంతేనియున్;
బలురావంగడమందుఁ బుట్టి చదువుల్ బాగొప్పఁగా నేర్చి నీ
వెడఁ దండిట్టుఁ దనంబు పీడినను నే నేమందు వాల్గంటిరో! 103

క. ఎడబాటును గూడిక యును, బడఁతీ! సతమనుచుఁ దలఁపవలగుల్లమునం
దడరెడు కూరిమి కొన్నా, ళ్లైనమొ సన్విడిచిపోవునే? యెలనాగా!" 104

వ. అని యూఱడిలం బలికిన పలుకుల కచ్చిలుకలకొలికి యాలజడి యొకించుక యడఁ
చికొని పొరలి పొరలి వచ్చు కన్నీరు గ్రుడ్లం గ్రుక్కికొనుచు విజయుసారు నిందలకించి
యల్లనల్లన నిట్లనియె. 105

ఉ. "నా వెలలేని మానికమ! నాకనుగల్వల చందమామ! నా
దేవర! నాయనుంగు వలదీవియఁ జెంపఁ నరించు చెల్మికాఁ
డా! వెతలొందుచున్ విఱవిలాఁతికి నీవిటులేక నింక నే
నేవగ సైతు నీవల ఫుటింగల పుంబలుకాఁకక క్కటా! 106

చ. కనుఁగవ నొక్కసారి నినుఁ గాంచినఁ జాలు వరాల మూట నా
కొనరిన యట్లు సంతసిలుచుందును; పిరోకపల్కు చెల్మిమై
ననినను వేల్పుటేని సిరియంతయు నబ్బిన యట్టు లుబ్బుచుం
దును; నినుఁ బాసి యీ యొడలితో నెటు నిల్తును జెల్వఫుంగనీ! 06

సీ. తమిఁ బంటకారు పున్నమ నాఁటి రేవెల్గు పాలుపుమీఱఁగ బ్రోల నిలిచినట్లు
తొలిబాము నందలి బలుపున్నియపువామి యొడలు దాలిచి కంటఁ బడినయట్లు
పిలువ మాటయటుంపఁ గొలఁది చెప్పటకైన దొరలేని రతనంబు దొరకినట్లు
కలఁగన్న పేదముక్క అదిఱ మేల్కని పెనులిబ్బి తోడ నేక నినయట్లు

పొందు నాయెడ సంతోసమును గరంబు, నిన్నుఁ గనుఁగొనిన ఫుడెల్ల నీటు కాఁడ! 108
కటకటా! నీవు దవ్వైన నెటుల నోర్తుఁ, జిలుకదొర రౌతు బలువాఁడి చిలుకగమికి.

చ. వలపను నీటి వామిఁ బడి బాములనొందుచు నొడ్డు గానకు
త్తలపడుచుండ మాలిమి వితంబునఁ జెంతకు నేగుదెంచి నీ
బలితపుఁ గ్రొమ్ము నాఁగలము పైనిడి నన్ దరిఁ జేర్చి యాయసు
ర్నిలిపిన సామి వీవ; యెటు నిన్నెడబాయఁగ నేర్తునక్కటా. 109

చ. చిలుకలు గూయ; రేవెలుఁగు చిమ్ముఁగ నిప్పులు; కోయిలల్ వాళా
పాళి యొనరింపఁ; దెమ్మెరలు హావడిసల్ప; మరుండు వాఁడి ము
ల్కులు గురియంగ; వేడిమిని గొందలమందెద నప్డు నామదిన్
జలువ లెసంగఁ జేసినను సాఁకితి వెట్టుల వీడుదున్ననున్. 110

గీ. నెగడు కార్చిచ్చుఁ బోలు వెన్నెలల చేతఁ, వేఁగుచును సైపఁ జాలక వెతలఁ గుడుచు
పట్టున నొసంగి కెమ్మోవి పానకంబు, నిలిపితివి మేను నినుఁ బాసి నిలువఁగలనె. 111

చ. అలరు జిరావజీరు సొబగంతయుఁ జూఱఁగొనంగఁ జాలు నీ
చెలువము; పున్నపున్నెలని సీయని దూఱెఁడు ముద్దుమోము; వె
న్నెలనగు నీము చిర్నగవు; నిచ్చలు డెందమునం దలంచి నే
వల పెటు నిల్పుదున్ మరుని వాఁడిలకోరుల కెట్టు లోరుతున్. 112

చ. పనిగల యప్పుడీ పొరుగు పల్లియ కీవు చనంగ నంతమైఁ
గనుఁగవ వత్తిపెట్టుకొని కాచుచు నీ చనుత్రోవఁ; జప్పుడై
ననునటు నిల్చి నీవయని నామది నెంచుచుఁ దేలిపాఱఁగాం
తునుగడు దవ్వువోవ మరు దూఁకలి కెట్టుల సైఁతునక్కటా! 113

గీ. మదికరఁగు నీదు తీయని మాటవిన్న, నీ మొగముఁ గన్న నెమ్మది నిండు మరులు
గగురుపొడుచును మేను నీకడను నిలువ, నలవియే నిన్ను మఱువ? నెయ్యంపు సఖుఁడ!

చ. ఇరులాఁగిఁ గ్రమ్మి నీమొగము నించుక కన్నడవుండఁ జేసినన్
బురపురపొక్కెనోయని ప్రొద్దికఁ గ్రుంకక మున్న ప్రాఁతలన్

దురమునదిదివ్వె తెమ్మనుచుఁ దొందరసేయుచునట్టిదాన నె
ప్పరుసున నిల్పికొందు మెయిఁ బాసిననున్ దొరలేని నెయ్యుఁడా! 115

గీ. ఆలునెలలైన హాయిగా ననఁగి పెనఁగి, కూర్మిమై నొక్కతావునఁ గూడియుండి
కంచుపలనాడి కొనపడఁ గటికదయ్య, మక్కటా! దవ్వుగావించెనను గుససుఁడ!

క. నేరిచిన నేరుపున్నను; గారామారంగ నొక్కకైవడిఁ గనుచున్
గూరిమి మీఱఁగఁ గాఁగిటఁ, జేరిచి కాపాడినావు చెలికాఁడ; ననున్. 116

సీ. ఎన్నఁడు నాపూఁదనిసుమంత కిని యవు నెనయనఁగనుఁగొందు వనగముల
నెఱిఁగి నాకోరికలింతలోఁ దీర్తువు చెల్లెంద్రవలెఁ జెఱ చెలులఁ గాంతు
వాడితప్పవు జగంబట్టిట్టులైనను విడువవోరిమి నెట్టియెడల నైనఁ
జెఱలపైకము చిల్ల పెంపగాఁ జూతువు మించనాడవు బలుక్రించు నైన
నంచ నెఱ రౌతు గ్రుడ్డులనసమను విరి, మల్లెపూఁదావులను వెదజల్లి నావు
విద్దియుల కొజ్జబంతివై వెలసినాఁడ, విట్టినినుఁ బాసి యెట్లుందు నెమ్మికాఁడ! 117

ఆ. కడిఁదిసిరులనపరుపుడమితాలుపునరుఁ, బాడమకొక్క పేదకడుపుసంచుఁ
బుట్టినట్టులైననిట్టి చెట్టులులేక, బ్రతుకవచ్చుఁగాఁ జెరహిందలిర్వ. 119

ఆ. అట్టిగొప్పకలిమియా వేలుపుల వేలు, పొసఁగఁదాయెఁ; గొర్కి పొసఁగదాయె
నెవరి వేఁడుదాన; నెటువీడుదానని, నలరువిల్తుబారికగ్గమగుచు. 120

సీ. జాజులు వెవజల్లు చందంబుననుముద్దు పద్దెంబులను గూర్చువార లెవరు?
వట్టిమాటలు చివుర్వట్టునట్టుగ మంచి వలపుపాటలఁ బాడువార లెవరు
వేనవేల్లు నెదార్లు వేవచ్చితాఁకిన బవరంబు గావించువార లెవరు?
కలికిపదియాఱువన్నెబంగారు మేడ, నైని హూర్చుండి జిలిబిలిపలుకులాడి
యొలమి నాకొడగూర్చువా రవ్వ? రకట!, నీవు మావీడు వీడిననీటు కాఁడ!" 121

వ. అని పలికి యచ్చెలువ బలితంపుటలజడియు; నలుకయుఁ; దన తలఁపున నలమి
కొన "నక్కటా! యొకక్కపపుఁ బలిసంగ్రములారా! కానకకన్న మక్కువ
మాఁతురొక్కతియొకదా యను నక్కటికం బొక్కించునైనలేక చిక్కువెట్టుట

పాడిరే" యని కన్నవారి నెన్నియోవగలఁ దెగనాడుచు "నోయిలు వేలుపులా
రా! మీ మఱఁ గేలుసాచి మ్రొక్కెద—మాయయ్య దండంబునం గ్రందుకొనినప
లుగు తలఁపులఁ దొలఁగించి మాయెడ నాయనకు నేయం బొదవునట్లు చేయరే"
యని పలుమాఱు బ్రతిమాలుచు నింతంతనరానివంతకడలి మునిఁగియున్న యదనున.

చ. కడవలఁ బోసినట్లు కనుఁగ్రంతల నీళులు జాలువాఱఁగా;
నడుగులు తొట్రిలంగ; మదియందలి దిట్టఁదనంబు తూలఁగా;
నడలుచు నీడలేనితమి నల్లన నీరెలుఁ గొప్ప; బెక్కున
వ్వడఁచుక మిన్నఁ గాంచి పడ వాలు నిసుంగు కడింది నెంజిలిన్. 123

క. "నెనరేదివయ్యమక్కట!, ననుబువ్వొనరించెఁ గాన నాతిరో! నిన్నే
మనియూఱడింతు; నెవ్వగ, మనకిద్దఱకొక్కరూపె మదిఁ దలపోయన్. 124

క. నామానికములమూటా!, నా మెయిగందంపుఁ బూఁత? నా పూబంతీ!
నా మదిని నిలుచు వేలుప!, యేమాదిరి నిన్నుఁ బాసి మేకుదునయ్యో! 125

గీ. మొగపుటామునఁ జుక్కఁడి మొగమునందు; నలఁతినగవను వెన్నెలపాలయఁ జేసి;
కలికిరా సిరికరణి నాకడను నిలిచి, యెవరుగలిగెంత్రుకొందోయి కెలమినింక. 126

ఉ. ఈనిన దువ్విచందమున నెక్కడ వచ్చితొ మారుతల్లియం
చూనిన బీసునన్మ్రగల నూర్చుచు నీవును; జెల్లునీకుచే
నేనువడంకుచొండురుల నిండఁ కవుంగిళుల న్మెలంగుచున్
జానరొ! నాఁడు పూఁబోఁడిసు జల్పినవివగముం జెనకొదఖిన్. 127

ఉ. నీనొక వేలుపుంబలెను నెవ్వగలం దొరఁగించి ప్రేముడిన్
బ్రోవఁగ నిన్ని నాళులును బొల్పుగ నేగను; మీఁద నెవ్వరిం
గావుమటంచు వేఁడుచును; గ్రన్నన నిన్నెడబాసి యక్కటా!
యేవగఁ బోవువాఁడనిఁక నింతిరొ! మిన్నులు వడ్డచోటికిన్. 128

ఆ. జగములేలు రాచ మొగపురాయనికంటె, నీవె నాకు కంటికెక్కుడనుచు.
మున్ను పలికినట్టి మురిపెంపుఁ బలుకీఫు, మగువ! నన్ను ముంచె వెపురులకడలి. 129

గీ. పడికిఁ జేరిచి లిమిగాని యెడఁదలంక, కైవడి నొసర్చి మెలఁగెడు కలిమి మనసు
దయ్య మొదవింపక యెచేసెద వ్వతోంటి, బాములందేరి నేస్తంబుఁ బాపినావు. 130

చ. కలువల ఱేఁడు నీమొగము కైవడి నుండు నటంచు నెందఱో
తెలుపఁగ వింటి; నెన్నఁడును విన్నఁగఁ గాంచియెఱుంగ; నిప్పుడో
చిలుకలకొల్కి; యక్కలువ చేడియ వేడుక కానిఁ జూడఁగా
వలసెను మీఁద నేమికనఁ బొల్పుఁ జేయునొ! దయ్యమయ్యయో!" 131

క. అని పలికి "వాలుఁగంటీ!, విను" మని మతి యిట్టులనియె "వెరవేకికి నే
యనువున సైసుపె నిన్నుం, గనుఁగొనఁగ నెనా యెడంద కలవరపడెడున్. 132

చ. పడఁతిరో! కావుపోడ; వికఁ బాయము చూడఁగ లేఁత; కొందలం
బడఁగెడు మాటలం బలుక నట్టియనుంగఁ జెలుల్ హుళిక్కి; నీ
యెడఁ దనుగల్గు బాళి విన నెవ్వరునుం దగువారు సున్న; యే
వడువునఁ దాళఁగాఁ గలవొ పైదలిరో! విరివిల్తుదాడికిన్. 133

ఉ. తమ్మిని వాలి తేనియలఁ దాగ్రి వెడుతు మ్మెదకొమ్మవోలె నా
నెమ్మొగమందు మ్రాలిక డు నెమ్మిని వాతెఱ నానుచుండ లోఁ
గమ్మని వింటి విదంటబలు కాఁకల కోరువలేక క్రుస్సెక్కెదీ
వెమ్మెయిఁ దాళఁగాఁ గలవొ యిప్పుడు సన్నడబాసి యక్కటా! 134

గీ. తఱిపులుఁగువోలెఁ జట్టుపల్ దాల్చి పరగు, వాలుచున్నది చూడు ముప్పరమునందు
విండఁగా వచ్చెనప్పుడే రెండుజాలు, నిలువరాదిట నేనొక్కనిముసమైన. 135

ఆ. నీదు సవతితల్లి నెఱజాణ మనమీఁద, నలుకవూని యున్నయది; యొకింత
ఱేనితోడ నిచట నేనున్న సుద్దిఁ దాఁ, జెప్పె నేని పుట్టు సెగిగాన. 136

క. పిలపోసఁగి నన్నుఁ బంపుము, పెలఁదీ! యుజ్జయినియ నెడఁ పీటికిఁ జనెదన్
బళితపుటలజడి విడుపుము, తలఁపుము నను జల్లనై సతతంబున్ల్లమునన్. 136

ఉ. ఓరిమి మానఁబోకు; మది నుత్తలమందఁగఁ బోకు; కల్వలం
గేరెడు కన్నుదమ్ముల నొకించుక నీరిడఁ బోకు; తేట్లలన్

సాగెదఁ గల్వారింపకుము చాననో! నన్నని; మాయుతల్లితో
వేరము పెంపఁ బోకు వెరవేఁకిఁ గుమారిలఁ బోకుమింతయున్. 138

గీ. ఒడ్డుకినిసినమాయుమాటాడకోర్మి, పైచియాతఁడు చెప్పినచందమునను.
మెలఁగుచుండుము నీసరి మెలఁతలందు, బేరువడయుము నీవారు వేడ్క నొంద 139

గీ. ఇదియెతుదిచూపుగాన వేఁడెద నొకండు, పడఁతిరో! నిన్ను నమ్మిన బంటొకండు
దవ్వులందున్న వాఁడని తలఁచి సుంత, నెనరు నిలుపుము నామీఁద ననయ మెదను.,, 140

వ. అనినఁ గళావతీతన కలఁత వెలివిరియకుండ మదింగుదురుపఱిచికొని విజయసారుని
కన్నీరు తన పయ్యెద చెఱంగునం దుడుచుచుఁ బాదిగట్టం జేరిచి యిట్లనియె. 141

క. ఇదియేతుదిమాపనినుడి. వెదవేల? యనుం గుసకుఁడ! ఘెరవారసిచే
కొదనీదుచెంగటికి నె, మ్మదిఁ దీఅని నెగులు చేఁగుమారిలకుసుమీ. 142

ఆ. తండ్రికన్న సవతితల్లి కన్నెప్పినే, నెట్టులెనవత్తు నెమ్మకాఁడ!
యంతవనుక నీవు నంతనుడిగఁ ద్రావికనులు మూసికొనుచుఁ గడపఁగదవె. 143

సీ. ఎప్పుడు నీరాక కెదురు చూచుచునుండు కనుఁగవ వేటొందు గాఢదనము
సారెసారెకు నీదు పేరు వల్కుచునుండు నోరు మెయ్యిద్దియ్యనుడు వదనము
వేడుక నీకతల్ వినుచుండు జానుగులెట్టిస్సుద్దు నాలకింపవనుము
అనయంబు నీదు జోహారొనర్చు సిరంబు ముక్కంటికై నన్ను మొక్కదనుము
నిన్నుఁ గొండాడు వా నాల్క నేల నెట్టి, యబ్బురముగ నన్నుఁ గానియాడదనుము; నిన్ను
నవిలినయెడందదేని పైఁ దవ్వులదనుము, వలపు సంద్రంపు ఱేఁడ! నా చెలిమికాఁడ! 144

ఆ. కొడుకాఁడ! నమ్మికొన్న దైనా మేను, నీదుసొమ్ము సుమ్ము నిక్కువమ్ము
ఎచటనున్న నేమి? యాకొమ్మ నీముద్దు, సుమ్ము గాఁ దలంచుకొమ్ము మదిని,, 145

వ. అనిపలువితములవలపుదొలఁకు ముద్దుపలుకులు పలికి తన చివురుఁ గేలంద్రాలురతనా
లు చెక్కినచక్కని బంగరుటుంగరంబుఁ దీసి యది తనతల్లి మేరమీఁటి వగారామున
నోసఁగనని నుడువుచు నాతనిఁ వ్రేలం దొడిగి యిట్లనియె.

క. [illegible] జూచి నటుగీ బటు, వును జూడుము; దీని విడువఁ బోకుము నీ బాం

దినిఁగలిగియుండనుసుఖ"ని, కనుఁగవనీర్గారనతనిఁగడువేఁడికొనెన్. 147

గీ. అందులకునీయకొనియతండామె మెడను, వైచెఁదనపుత్రికను గ్రాలుబన్నరసము
"విడకతనయెడఁగలుగఁ బ్రేముడికిఁదగిన, యంగమచ్చంబుగాఁదాల్పుమా"యటంచు

గీ. పిదపవారొండొరులమీఁదఁబాదలుకూర్మి, బ్రదికియున్నంతదనుకనువదలకుండఁ
జెట్టకల నేనిమదిఁదల పెట్టుకొనక, యుండనొట్టిడుకొనిరివారొక్కరొకరె. 149

వ. అంతఁ గళావతి చెలువునకు విలువగల పలువగలనగలును; లెక్కలేనిరొక్కం
బును నొసంగి యాతనికి మేలుగలిగింప నెల్లవేలుపులకుంగడుబత్తి గిడిగిళ్లొనరిం
చి మఱియు నిట్లనియె.

చ. మడుపుసగంబునేఁగొఱికిమక్కువఁదక్కినసామువాళినీ
కిడఁగొనకున్న డెందమునఁ జెంతయువిన్నఁదనంబునొందునన్
బొడగనినవ్వియమ్మడుపుముందుగఁ గైకొనిముద్దొసంగి; పెం
పడరఁగ నేలినట్టికతయంతయుమర్వఁగఁబోకు నేస్తుఁడా !

ఆ. నీదుసేమమెల్ల నిచ్చలిచ్చలుమిత్ర, దాసుపేరజాబువ్రాసియనుపు"
మనుచునొడివిజాగనంపెనుదనపేడ్క, కొనినెట్టులెట్టొకలికిమున్న. 152

క. సిడమునఁగట్టినపుట్టము, వడువునమదితడఁబడంగఁబరిదొరబిడ్డం
డిడుగామడఁదాఁజనియెను, బడఁతింబెడఁబాయలేకవలవంతమెయిన్ 153

ఆ. తిన్నపీడలేకతలమునదప్పినవంత, మగఁడుచనినమిగులనొగిలిమగువ
కన్నుదోయినీరుకాల్వలైపాఱంగ, సొమ్మసిల్లి తోడికొమ్మలెల్ల. 154

అ. సేదదేర్పలేచి"చెలికాఁడ! యక్కటా! పోతెనేఁడునాదుపొందుఁబాసి?
యీవులేనిప్రొద్దులిరులుగ్రమ్మినరేల,పగిదినుండు"ననుచుఁబొగిలిపొగిలి. 155

సీ. వగకాఁడుతానునుబవళించుపూఁబొదల్ గనికనుల్ కటికచీఁకటులుగ్రమ్మఁ
జెలువుఁడాడినముద్దుపలుకులఁదలపోసిపగిలిడెందమువకావకలుగాఁగ
మగఁడు నేరిపినసోయగపుఁబాటలనురాచిలుకవాడఁగఁజెవుల్ చెవుడువడఁవ
మునునన్నుఁగాఁడువేడ్కనుబొనర్చినమంచిపనులెంచిపనులెంచిగుండెజల్లనికలంగ

గాముసోఁకినకైవడిఁగళవళించు, వినువిఱిగిమీఁదఁబడ్డట్టువిన్నఁబోపు
నుడివినట్టిజనుడువును వెడఁగుపడి, మగువమదితూలుమిక్కుటంబగువిరాళి. 156

క. పెనిమిటిసోయగమును; మేల్గానమును; బరవసము; తేజు; గొప్పఁదనంబున్;
దన డెందంబునఁదలఁచుచుఁ, గన్నుఁగంతలనీరునించి కళవళమందున్. 157

క. నగ లెల్లఁదీసికడునె, వ్వగఁగూరుచు నొడలుబడలవడినొక నెలతా
జగిలెపయి మేను సేర్చి మగువమునింగెనుగడిందిమరులనుకడలిన్. 158

వ. మఱియు నవ్వాలుగంటిముక్కంటికంటిమంటను మంటఁగలియనినాఁటితుంటవిలు కానిచక్కందనంబు నెక్కసక్కెంబులాడు తనముక్కువకాని చక్కందనంబను జక్కెర నొక్కుమ్మడిమునింగిన డెందంబునుమందలించుకొనంజాలక బేలయైలోఁగి కలంగి బెంగగొని జంగంబెఱుంగక మిన్నుమన్నుగనరాని వెరవేఁకిసోఁకి కఱటి చెఱుకువిలుదొర బూటకంబనుగాటంపుఁగటికచీకఁటిందవిలి; కన్నుగన్నుగన రాక చీకాకుపడి; వీఁకచెడి; యొడలిబిగిసడలి; యడజడింబెగడి; దయ్యంబుం దెగడి; గమ్మనివలచు చొక్కమ్ముగుకమ్మతావులు వెదజల్లు తమ్మిరేకులపోడిమినిగొ డిగమాడు నిడువాలుకనుంగవంగాజె బుడిబుడిక్రొవ్వేఁడి కన్నీరుసుద్దంపుఁజెక్కు టద్దంబులంజాలువాఱఁ; బున్నమనాఁటి వెన్నెలతీనివిన్నంబుచ్చుతిన్నని నెమ్మొ గమ్ముదమ్మి వెలవెలవాఱఁ; జిందంబులకందంబును బొందుపఱుచు చిన్నారికుత్తుకం గ్రాలుముత్తెపుసరాలు వెరవేఁకికాఁకలంజికిలి పొడిపొడియైపుడమింగూర; వె లలేని రతనాలుదాపిన మెఱుంగుహొరంగుబంగారు సింగారంపుఁనెడవులు విట తాటంబుగామాఱ; వేలుపురాతాజగాజిగులందెగడుసొగసగుక్రొవ్వాదసడలి నె త్తావులు గ్రుమ్మరించు క్రొత్తవిరిదండలు మెండుగజాఱ; విదియచందురునందంబును గ్రిందుపఱుచు పొన్నటినెన్నొసటం బోఁకంబుగనిడిన జింకపొక్కిలిచుక్క మిక్కు టంబగు చెమరునఁ బదనెక్కి నెమ్మొగమ్మునఁగ్రమ్మిపాఱఁ; బగడంబులతో జగడం బులాడు బిగిమీఱుచిగురుమోవి బెట్టిదంబగునిట్టూర్పుక్రొవ్వేడికాఁకలకుంగసుగం డెల్లు విరితేఱంగున వెల్లఁబాఱ; నేదచెదరి బెదరి బెదరి చూచుచుఁ; గళవళిం

చుచు; గడగడవడఁకుచు; నసురుసురనుచుఁ; గటకటా! తుంటవిలుదొరా! నీకం
టికింపేలగింజయుం బెద్దదియయ్యెనే? చేటుపాటెఱుంగక నాబోఁటిబోటులం
బాటిమాటికింబలుఁబాటులువెట్టి యేమి కట్టుకొనియెదవు? కన్నియలసురుసురన్న
నక్కొలకట్టికుడుపక మదిమదిఁ బోదుసుమీ. నీవును నాఁడుతోడునం బుట్టినవా
డవే కొంచెము నీక్షించుఁ దనంబు నడంచి మంచి తెరువువట్టి మాయట్టివాలుగం
టులపైఁ గంటువిడిచి కనికరంబును బూనవే" యనిపలుకుచు; లేచితలయూఁచి;
నలువలఁకులు దిలకించి; తేఁకువ ద్రోచి; గాటంపుఁదమిఁ దనసీటుకాని నీటులు
మాటలుపాటలుకూటములుసయ్యాటలు తెలివితేటలు మాటిమాటికి డెందంబునంద
లపోసికొంచుచుఁ; బెఱకర్జమ్ములు రోసి; సిరికొమరుండు విరివిగం గురియించు విరిచి
లుకుగము లాడతేల్లం గాడినం దాలిమి మాలి; యంచ మాడియనించిన నునుబొనుపున
నొయ్యనవ్రాలి; వలపు పెట్టింబడుటం జేసి; తెలివితూలి; యంబంపనసంగడికాఁడె
ట్టయెదుటనిలిచినట్టు సొగకట్టిసం బట్టరాని కట్టాసంగట్టు వడి గట్టువిడిచితుట్టతు
దకుఁ "గట్టా! నాపెట్టుచెట్టా! నారతనాలకొట్టా! నాపున్నెములతిట్టా! రాసింగ
పుఁదలకట్టా! కట్టిఁడి మెగంబులు కొట్టుమిట్టాడు సట్టవుల నెట్టిబెట్టిదపుటిక్కట్టు
లకునికిపట్టయితివోగదా. నిన్నువీడిన దిమ్మొదలు క్రొన్ననవిలుకాఁడు కన్నునెట్టఁ
జేయుచుఁ గలువవిరిములుకులం జిమ్మి నెమ్మెని సొమ్మసిల్లం జేయుచున్నవాఁడు. వా
రువపుటగ్గితోడం బుట్టినసిరితోఁబుట్టువుబిట్టుగనుడుకు వెన్నెలలుగాయు; జముకడం
బొడమి చెడుగువిసదారుల కోరెంబుగా నోరందూఱియు వలుగక గోరంపువిసం
బును వెదలం గ్రక్కుచు వెలువడిన కరువలి కుఱ్ఱండు గడితంపు వేఁడిగాడ్పుల
మేదీవియు; బడలజేయ విరిగుత్తులతేనియ లాపోవం ద్రావి మత్తుగొని తుమ్మెదదిమ్మ
ఝుమ్మఝుమ్మని రొదసేయఁ; గమ్మని క్రొమ్మావిచివురుల పేసంబు లాసంగాసంబు
గాఁగొని గండుంగోయిలపిండు గుండెలు జల్లుమనఁ జెవులు చిల్లులువడంగూయు; నొ
క్కనిముసమైన నుసుఱులు నిలుపఁ జాలకున్న దానఁ గ్రక్కునవచ్చి మక్కువమీఱఁ
గౌఁగిటం జేరిచి పుక్కిటపిడియం బిడి చెక్కులు ముద్దాడి చక్కని కేల్దమ్మి నొక్క

సారె నెమ్మోనినిమిరి వెన్నెలలకునన్నదమ్ములువోని చిన్నినవ్వులనోలయఁజేసి నా డెందంపు వెన్నెలపులుగునకుఁదనివితీఱ నామెతలాసంగి; పంచదారపలుకులం జిలుకు తియ్యని పలుకులనొకపరిం బలికి నావీనులకు విందుగావించి యీవలకొఁకలఁబోకార్చిసాఁకవే" యనికేల్సాచి మ్రొక్కుచు! బయలుకౌఁగలించుచుఁ; బలుకరించుచుఁ; గన్నీరునించుచుఁ; గలువరించుచునుండికొంతవడికిఁ దెలివితెచ్చుకొని తలిరులకోరీసురతాణి గరువంపుఁగఱదులు మెచ్చుచుఁ; దనలోఁదానొచ్చుకొనుచు నిట్లుతలపోయందొడంగె.

సీ. "కలుగునా? యొకసారికనులపండువుగాఁగ వగకానిముద్దు నెమ్మొగముఁగనఁగ
నబ్బునా? యొకసారియలరుచెత్తుఁబ్రుచ్చి చెలువుని మేనఁ గైసేయనాకు
దొరకునా? యొకటముద్దులమూటగట్టెడుచెలికానిజిలిబిలిపలుకువినఁగఁ
జిక్కునా? యొకతూరిమక్కువదీఱంగ మగనిఁగౌఁగిటఁజేర్చుమనెడునొడమి
యొదవునా? యెన్నఁడైన నాయుల్లమలరని, యుల్లమునఁజేర్చి సంతోసముట్టిపడఁగఁ
గందువలవాడికొనునట్టికలిమి! యకట! యేటియీవలిగలిగెంతలెంచిమాడ. 160

ఉ. చేరలఁగొల్వఁగాదగినచిన్నికనుంగవ; తుంటవిల్తుసిం
గారపుఁగొల్వుకోటమునఁ గ్రాలెడుసింగపుగద్దెలొమ్ము; బం
గారుమెఱుంగులీను మెయి; కల్వలరాయనిఁ గేరుమోమునో
య్యారము; నామదిందవిలియచ్చువనొత్తినయట్టులొప్పెడున్. 161

సీ. కలువసంగడికానిచెలువుమీఱెడువానిమోమునఁగదియించుమోముమోము
పగడాలడాలుపైఁబడఁబూనఁదగువానిమోవినిముద్దాడుమోవిమోవి
కెందమ్మిచందమ్ముఁ గ్రిందుచేసెడువానికేలునఁగీలించు కేలుకేలు
కరఁగినబంగారుకరణినొప్పెడువానిమేనిఁగౌఁగిటఁజేర్చుమేనుమేను
మల్లెపూలతావిమాఁదిరిచెసలను, నలమికొనినవానియసముమిగుల
ముద్దుదొలుకఁబాగడువిద్దియవిద్దియ, వానిఁగలసిబ్రతుకుబ్రతుకెబ్రతుకు. 162

ఉ. చక్కఁదనంబుమిక్కుటపుఁజాణతనంబునుగల్గి; రూపునన్

జక్కరవిల్వజీరు నెకసక్కెములాడెడు వన్నెకాఁడయో
డక్కనె నాకునింక నకటా! కొఁ అనోములునోమినట్టి నే
నెక్కడ! వానిఁ గాంచుటదియెక్కడ? నంతటికల్మియబ్బునే. 163

గీ. కన్నులనుకల్వపూవులకలిమియడఁగ, నెలమియనియెడు వెన్నెలపులుఁగుడన్నె
నిరులు డెందంపుఁబసిఁడియుప్పరిగఁగ్రమ్మె, నెలనుబోలిననాముద్దుచెలువుఁడరుగ.

క. తొలిబాముల నేనెవ్వరి, కలయికలం జెఱచినానొ కావున నాకి
ప్డలవడియెనునీబలితపు, వలకాఁకయిఁకెట్లుసైపవచ్చునయయో! 165

క. సిరముంబాసినవెండ్రుక, పరుసున! దాగంబులేనిబంగారపుబొం
గరమువలెఁ; జెట్టువిడిచిన, మరుతత్తడిపగిదినాదుమనుగడయయ్యెన్", 166

వ. అనిపలువగలంబొగులుచు సింగారంపుఁదోఁటకుంజని. 167

సీ. "ఇదిగదా దొరబిడ్డఁడింపుమీఱఁగవీణె మీటి మెప్పించిన మేటిచోటు
ఇదిగదా నన్నుకాఁ డెలుని మై నెలుఁగెత్తి పాటలుపాడిన మేటిచోటు
ఇదిగదా వగకాఁడుమదిగరంగఁగముద్దుమాటలనాడిన మేటిచోటు
ఇదిగదా నీటుకాఁడెనలేనికూర్మి సయ్యాటలనాడిన మేటిచోటు"
అనుచుఁబొదపొదపరికించు; నటమటించుఁ! గంటఁబడ్డట్టిచెట్టులగట్లనడుగుఁ
దాతగీఁతనుదలపోసితలఁకుచెందు, వలపుదొరదాడికోడియవ్వన్నెలాఁడి. 168

వ. ఇట్లంతకంతకు హెచ్చు మరుచిచ్చునకుఁదాళంజాలక వలరాయునిందలంచి జో
హారు వొనర్చుచు నిట్లనియె. 169

మ. "సిరిపూఁబోఁణికిఁబుట్టియెల్లజగముల్ చీకాకుగావింపఁజా
ల్విరివిల్లొక్కటికేలఁబట్టికినుకన్ వేఱైనగోవాళ్లఁగ్రొ
వ్విరిబోండ్లంగలయంగఁగూర్చుదొరవీవే కావె; నాపట్టునన్
మరుఁడా! వేఁడిమిచూపనాయమగునా? మానఁగదే క్రొమ్మొక్కెదన్, 170

క, నలువమొదల్గాఁగలవే, ల్పులనందఱగెలిచినట్టిప్రోడవునీక
ట్టలుకకువాల్గంటులనం,బులుపరకలు; నెనరుచూపి ప్రోవవెమరుఁడా 171

సీ. కనుఱెట్టఁ జేసెదు గడితంపు వెల్లువపోటు గన్పడకుండఁ నాదు చిలుక
చెట్టులఁ జిగిరింపఁ జేసెదు పడవాలు విన్నంటి నడయాడు వింత తేరు
ముక్కలైనను మొల్చు చక్కనియించువిల్ ముట్టకుండగ మ్రోగునట్టి నారి
కొదుక కెప్పుడు పండు గొలుసు పుల్గుహుమాయి నీటజాడలు దీయ నేర్చుపడగ
గలిగి పాలయల్క నలిగిన చెలులమగల, నొక్కటిగఁ గూర్పఁ జాలిన యొప్పిదంబు
నీకె కాక మఱెవరికి నేలఁ గలదు, వలపులకుఁ ఱేడ! కమ్మవిల్గలదునీఁడ' 172

వ. అని మంచినుడుల నించువిలుతు మందలించియుఁ గొంచియమైన కాఁకవల తొలఁ
గమికిఁ గలఁతనొందుచు మఱియు నిట్లనియె. 173

గీ. తుంటవిలుకాఁడ! ముక్కంటికంటిమంటఁ, గాలియును ముత్తిగన లేక గాలినదుచుఁ
గంటఁబడకుండ నేచుచునుంటివకట! తొయ్యలులు మున్న సలిపిన దోసమునను.

ఆ. కౌనఁ బుట్టి గానఁ గాల్పు కోర్చి చ్చుకై, వడినెడంద బొడమియెడఁదఁ గాల్పు
చుంటివిగిరియె కౌదె తుంటరి! తడిప్రాతఁ, గులిక మెల్ల మెల్లఁ గోయుటనఁగ. 175

గీ. కడలివార్వపుఁ గిత్తికై వడి నివలిమ, లల్లుకీనుక నునగ్గినీయంగ యడరు
నట్టు కాదే నిబుగ్గయైనట్టి నీవు, వేడియగా టెట్టు మము బోఁటి వెలఁదుకలకు. 176

క. బలుకనికరపుంగనులై, వెలసిన వెన్నునకుఁ గలిమివెలఁదుకకెటులం
గలిగితివి వేల్పుటోరెము, గలిగిన పాల్కడలి విసము గలిగిన పగిది౯. 177

గీ. అనిపలికి దిక్కుల తెరువున్న మిక్కుటపు టుడుకు వెన్నెలలు గాయు చుక్కలదొరం
గాంచి యా చక్కెరబొమ్మ యిట్లనియె. 178

సీ. "పాలమున్నీటికిఁ బట్టివి; కలిమిపూఁబోఁడికిఁ గూర్పైసెదోడవల్ల
కన్వడిసంగాతకానికి మఱఁదివి నట్టుతత్తడిజోదునకు సునగవు
దస్కనికన్నెలతమిదీర్చు విందవు వేలుపులకు విందు వెట్టు దొరవు
మీను టెక్కెంపు సామికి మేనమామవు; జగము చుట్టమునకు సంగడీఁడ
విట్టిసి పక్కటక్కటా! యించుకైన, మంచియనునది లేక క్రోమ్మించు బోండ్ల
సారెసారెకుఁ బలువలచందమునను, గొందలము వెట్టుటందమా? చందమామ!". 179

క. చెలియలి గీమునఁ దనరిన, కలిమి నెకడ తేర్చినావు కటకట! హాలా
చెలులనిన నీకు నెనరెదఁ, గలుగునె నిను గామ్రు మింగ కలువల ఱేఁడా! 180
గీ. కంటు పేరింటి చేరు నీకడుపున నిడి వెన్నెలలు చిమ్ముచుండువు వెలికి నీవు
కుత్తిక విసంబు మున్నాళ్ళ క్రొనను గండ, చక్కెరయుఁ గా జకటటికిఁ జందురుండ!
సీ. కడలి హాలుమాయియుం గలపు వేంద్రమునను నెత్తురుపాత్తయి నెగడినావు
ముజ్జగంబులు నొక్క మొగిని ఖగావించు విసముతోడను గూడ వెలసినావు
లిగకొట్టుకలనూదు మొగపుఁ దామరనున్న నిప్పకన్నొంతల నొప్పినావు
వెండిగుబ్బలిసామి బండిగల్లుగ నుండి చిలువ యూర్పుల వేఁడి చెందినావు
తొలుత నుండియుఁ బలువల చెలిమిఁ బెంపుఁ, గనిన నీకెక్కుడిది మంచితనము; చెలుల
నెనరుడిగ నాడియుడుకు వెన్నెలలఁ బఱపి, సిలుగులను బెట్టుచుండెను కలువ ఱేఁడ!
సీ. తమిఁ బట్టి విడిచిన తలగా మెఱుంగు నీ బొందివిసంబా? నేల్పులకు బువ్వో?
వాఁడనతమ్మిపూఁబోఁడి మెఱుంగు నీ చాయ గాటపుఁ జూచ్చో? చల్లనిదియొ?
జలకమై పాఱు జాబిలిరా లెఱుంగు నీ కైవాఁడిరో? యోర్మి గలిగినదియొ?
కవపీడికుంచ జక్కన పుల్గు లెఱుఁగు నీ కర్గంబు గుమసా? సుగంబు గలదొ?
కలికి గోల్పడ్డ నీ యొజ్జ గా రెఱుంగు, నీవు తులువవో? సుగుడివో? నిక్కువముగఁ;
గటకటా! నీకును బెటుంగనిక తమున, నెవ్వరును నిన్ను బూచిగా నెంచ రెదల".
గీ. అనుచుఁ గలువరవోర నాడియలరుబోఁడి, వేంద్రమును జూపి మాటికి వీచుచున్న
కమ్మతెమ్మెరఁ బాడగ నిగడితముగను, దిట్టఁ దొడఁగెను మదినల్క పట్టలేక. 184
గీ. "నిన్ను విసదార్లు మ్రింగఁ గనిలువలేక, పాఱి పిసదార్ల పేరునఁ బరగుచున్న
నీరుతాల్పులఁ దటిమెదు నీవు నొక్క, బల్లిగుండ వెటొక రుచలినిసుంగ! 185
గీ. వలుపుగుబ్బలి చిలువ రావాయి నుండి, వెడలి పెతరుల యెకిమీని వీట మెలఁగి
నట్టితులువవు చెలులపై నలుక చూప, వెనుకదీయుదు వే నీవు హీనమైన". 186
వ. అని గాలిం గూలనాడి చిలుకలు కోయిలలు మొదలగువాని పులుఁగులఁ దలఁచి
యిట్లనియె.

క. లలి నేను బెంపఁ బెరిగితి, వలఁచుట నాయందె వెన్నె; యక్కట! యోరా
చిలుకా! చదివించినయెు, జలకేవంకిలను బెట్టు చందమునని సీ. 188

గీ. అరయ నామని ఱేఁడు నెయ్యము ననీను, సిరుల సంగటకొమ్మ మావిచిగుళ్ల లాగిని
మెక్కుటకుఁ గానిమము బోటి మెలఁతుకలను, పిలుగ లిడుటకు గాదు కోయిల పుల్లుఁగ!

క. తాటోటుమరునియానతి, బోటులనలయింపఁ బెగవఁబూనుట మేలా?
యేటికి మొఱ సెద సిగ్గటె, మాటికిఁ బూఁదేనెఁ ద్రావిమ త్తిలి తేఁటీ!" 190

గీ. అనుచుఁ దెగడుచున్న యయ్యాదనునందు, మంజుభాషిణి చనుదెంచి మగువ కిన్నొ
చలువకర్జమ్ములొనరించి చాలఁ గూర్మి, గలుగు దాని తెరంగునఁ బలికె నిట్లు. 191

ఆ. "తలఁపునందకూర్మి మెలఁగను వల ఱేఁడు, చదలునందలిరుగ చందమామ
కంటఁ బడఁడు చలువ గాలి దేవరోకప్పు, డెట్టు నీరి వలనఁ నెగ్గు పుట్టు. 192

ఆ. నీదు కంటఁ బడిన నిలుచు నేసిరిపట్టి, పడగలోతు నీటఁ బడను గాక
నీదు పలుకు వినిన నిలుచు నేరఁ చిల్క, తోఁకఁ ద్రెంచుకొనుచుఁ దూలఁగు గాక" 193

వ. అని పలు తెఱంగుల నెచ్చరించు నయ్యింతి నంతి పురికిం దోడ్కొనిచని యెనంత. 194

సీ. తిగవేసముల సామి తేరి మోములను గెల్వ డాకొల్ప మగటాలడవిణయనఁగఁ
జీఁకటి యను చెట్టు చిగురులు మెక్కు జేజేహత్తి యెత్తిన చేయి యనఁగఁ
గలువల సూడు తేర్గడ పెడు దోర తలనడరుము త్రెంపు బొమ్మిడి కమనఁగఁ
జక్కవకవమీఁదఁ జక్కెర విలుకాఁడు చిక్కిన కొ్రంబుఁ బువ్వు చిలుకనంగఁ
దేనియలు ద్రావి తుమ్మెద దిమ్మసొక్కు, విరివి జిగులను దనరు దివ్వియలు స్రుక్కు
మింట వెన్నెల వెలఁది నెమ్మను చిక్క, వెలిగెఁ దొలిక డములనీఁ చవేఁగుచుక్క 195

ఉ. పాయపుటాల్మగల్ వెలుగు పాటున నొండొరుఁ గౌఁగిలించి యా
హాయి చెతెల్లవారెనని హాళి నిగూఢఁ గఁ జాగ రెంతయున్;
దీయని వింటి చెంట దొనదిం చెను సూపులఁ; నంతఁ గుక్కుగో
కోయని కాలివాల్పులఁ గుకూటువగూ సి; సురిం గెఁ జీఁకటుల్. 196

చ. తనగడి తెం ప్రభా జాలను తాశ్రులఁ జీఁకటి సంద్రమంగ మున్

గిన మెయి దారికొట్టువను నెమ్మి మెయిన్బయి కేత్తవచ్చె నా
గనుబోడి చెన్ బోటుకున్ నను గల్వల సూడొ గిఁ దూర్పు గట్టు మీఁ
దను దోలి చక్కఁ యన్వెలది తాల్చిన కుంకుమచుక్కఁ వోయనన్. 197

క. చిలువల పేరుకు త్రికను; జేతులయు మ్మొనవాలుఁ బున్కఁ యున్
నెలయును వేల్పు జాలుదల; నెన్నొ సటంబలు కిత్తికన్నుఁ; బు
వ్విలుదొర బూది మై; మొలనువింగడపుం బెనుదువ్వి తోలును
వెలయఁ గముజ్జగంబులను; బేర్మిని సాకెడు మేటిదయ్యమా; 198

సుగంధివృత్తము

వేఁడి వేల్పు ముద్దుబిడ్డ వెక్కసంపు టల్కపై
వాఁడిచూపు సైఁపలేక బాసవాల్ నినుంగునిన్
వేఁడగోడు మాడలేక వేడబంబు మీఱజ
క్కాడిచాల మేలుగూర్చు కాచినట్టి వేలుపా!

మాలినీవృత్తము.

కొలలనడఁచుపోత్రి డా! కొండవీడేలు ఱేఁడా!
చిలువనగలవాఁడా! సేగి సంద్రింపుటోడా!
బలుగొనములలిట్టా! వాసిగన్నట్టిదిట్టా!
కలుములొసఁగు వేల్పా! గట్టురావింటితాల్పా!

గద్యము. ఇది శ్రీమదాపస్తంబసూత్ర కౌశికసగోత్ర పవిత్ర జయంతికులకలశార్ణవరాకా కైరవమిత్ర భావనారాయణపౌత్త్ర రామనార్యపుత్త్ర వేంకమాంబాగర్భశుక్తిము క్తాఫల శ్రీమదాకుండి వ్యాసమూర్తి దేశికపదసేవాపరాయణ భావనారాయణప్రణీ తంబయిన కళావతీపరిణయంబను శుద్ధాంధ్రప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము.

శ్రీభీమలింగార్పణమస్తు.